జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 | సంచిక 46 | హైదరాబాద్, డిసెంబరు 11 ఆదివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## మరోసారి తెలంగాణలో కొలువుల జాతర

### కేబినెట్ కీలక నిర్ణయం..

### పోలీసు శాఖలో 3,966 కొత్త పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం
### బీసీ గురుకులాల్లో 2,591 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం
### ఆర్ అండ్ బీ శాఖలో అదనంగా 472 పోస్టులు

హైదరాబాద్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకుంది. రోడ్లు భవనాల శాఖలో పెరిగిన పనికి అనుగుణంగా శాఖను పునర్ వ్యవస్థీకరించేందుకు కేబినెట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆర్ అండ్ బీ శాఖలోని పలు విభాగాల్లో మొత్తం 472 అదనపు పోస్టులను కేబినెట్ మంజూరు చేసింది.రాష్ట్రంలో వ్యవసాయంతో పాటు పలు రంగాల్లో రోజు రోజుకూ పెరుగుతున్న అభివృద్ధికి అనుగుణంగా రోడ్లు భవనాల శాఖలో పని విస్తృతి పెరుగుతున్నదని, అందుకు అనుగుణంగా శాఖలోని పలు విభాగాలను పటిష్టం చేయాలని, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ దిశగా ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న పలు నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**రోడ్లు భవనాల శాఖలో అధికార వికేంద్రీకరణ..**

రోడ్లు భవనాల శాఖలో అధికార వికేంద్రీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన అదనపు ఉద్యోగ నియామకాలను చేపట్టాలని, అవసరమైన మేరకు నూతన కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కేబినెట్ ఆదేశించింది. అందుకోసం అదనపు నిధులను కూడా మంజూరు చేసింది. ఇందులో భాగంగా రోడ్లు భవనాల శాఖ చేసిన పలు ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అంతే కాకుండా అత్యవసర సమయాల్లో అధికారులు స్వీయ నిర్ణయంతో ప్రజావసరాలకు అనుగుణంగా పనులు చేపట్టేందుకు కేబినెట్ అవకాశమిచ్చింది.

**నియామక ప్రక్రియ చేపట్టాలని ఆదేశం..**

రోడ్లు భవనాల శాఖ లో పెరిగిన పనికి అనుగుణంగా శాఖను పునర్ వ్యవస్థీకరించేందుకు కేబినెట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆర్ అండ్ బీ శాఖలోని పలు విభాగాల్లో మొత్తం 472 అదనపు పోస్టులను కేబినెట్



మంజూరు చేసింది. ఇందులో కొత్తగా 3 చీఫ్ ఇంజనీర్ పోస్టులు, 12 సూపరిండెంట్ ఇంజనీర్ పోస్టులు, 13 ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు, 102 డీఈఈ పోస్టులు, 163 అసిస్టెంట్ ఈఈ పోస్టులు, 28 డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులతో పాటు పలు టెక్నికల్, నాన్ టెక్నికల్ సిబ్బంది పోస్టులున్నాయి. (మిగతా 2లో..)

## కేసీఆర్ ను ఎవరూ నమ్మే పరిస్థితి లేదు : బండి సంజయ్

జగిత్యాల : రాష్ట్రంలో గిరిజనులకు, అటవీశాఖ అధికారులకు మధ్య



ముఖ్యమంత్రి కేసీఆర్ చిచ్చుపెట్టారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆరోపించారు. గిరిజనులు అడగకముందే పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామని చెప్పి చేయలేదన్నారు. ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ను ఎవరూ నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు లబ్ధిదారులకు మంజూరు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వర్షాలకు కురుస్తూ, కూలడానికి సిద్ధంగా ఉన్నాయని బండి సంజయ్ చెప్పారు. 5వ విడత ప్రజా సంగ్రామ పాదయాత్ర ముగింపు సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు. ఈ సభకు బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై.. విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సాంకేతిక యుగంలో అవకాశాలకు కొదువలేదు: కేటీఆర్

### బాసర ఆర్జీయూకేటీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేత

బాసర: సాంకేతిక యుగంలో అవకాశాలకు కొదువ లేదని మంత్రి కేటీఆర్ అన్నారు. విద్యార్థులు సృజనతో ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రపంచంతో పోటీపడగలిగే సత్తా సంతరించుకోగలిగితే ఆపగలిగే వారు ఉండరని చెప్పారు. కంప్యూటర్లే మానవ మేథస్సును అధ్యయనం చేస్తున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లెర్నింగ్ కీలక పాత్రపోషిస్తున్నాయని చెప్పారు. నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీ ఐదో స్నాతకోత్సవానికి మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, కేటీఆర్, ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ



సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. పుస్తకాల్లో చదువుకున్న చదువుకు ప్రయోగాత్మక విద్య తోడైతే ఫలితాలు దక్కుతాయని వెల్లడించారు. విద్యాలయాలను పరిశ్రమలతో అనుసంధానించాలని సూచించారు. వర్సిటీలు డిజైనింగ్ కోర్సులకు రూపకల్పన చేయాలన్నారు. ఉన్నత విద్యాలయాల్లో మౌలికవసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్యాసంస్థలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఆర్జీయూకేటీలో 2,200 మంది విద్యార్థులకు ల్యావ్‌టావ్‌లు అందజేస్తున్నామని అన్నారు. పీ1, పీ2లో 1500 మంది విద్యార్థుకు డెస్క్‌టాప్‌లు అందిస్తున్నామని చెప్పారు. ఆర్జీయూకేటీ లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమని చెప్పారు. టీహబ్‌తో బాసర ట్రిపుల్ ఐటీ ఒప్పందం కుదుర్చుకుందని వెల్లడించారు. దేశంలో మొట్టమొదటి ప్రైవేట్ శాటిలైట్ పంపింది హైదరాబాద్ టీ హబ్ కంపెనీయేనని గుర్తుచేశారు. పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి (మిగతా 2లో..)

## తెలంగాణ పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించిన ఏఐసీసీ

హైదరాబాద్: ఏఐసీసీ తెలంగాణ పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించింది. 18మందితో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ ఏర్పాటు చేసింది. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ ఛైర్మన్ గా మాణిక్యం ఠాగూర్, ప్రత్యేక ఆహ్వానితులుగా వర్కింగ్ ప్రెసిడెంట్లను, అలాగే 40మంది సభ్యులతో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీని నియమించింది. ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా రేవంత్ రెడ్డి, 26మంది డీసీసీ



ప్రెసిడెంట్లను నియామకం చేసింది. 24మంది వైస్ ప్రెసిడెంట్లను ఏఐసీసీ ప్రకటించింది. అలాగే 84మందిని జనరల్ సెక్రటరీలుగా ఏఐసీసీ నియమించింది.



## రెండోసారి గుజరాత్ సీఎం పీఠంపై భూపేంద్ర పటేల్

గుజరాత్ :గుజరాత్ తదుపరి ముఖ్యమంత్రిగా భూపేంద్ర పటేల్ బాధ్యతలు స్వీకరించనున్నారు. గాంధీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ఈ మేరకు పటేల్ అభ్యర్థిత్వాన్ని పార్టీ బీజేపీ అధిష్ఠానం ఖరారు చేసింది. దాంతో ఆయన అభ్యర్థిత్వాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమోదించారు. రెండోసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా భూపేంద్ర పటేల్ బాధ్యతలు చేపట్టనున్నారు. కాస్సేపటి క్రితం గవర్నర్‌ను కలిసేందుకు బీజేపీకి చెందిన సీనియర్ ఎమ్మెల్యేలు రాజ్‌భవన్‌కు వెళ్లారు. తమకు ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశం ఇవ్వాల్సిందిగా గుజరాత్ గవర్నర్‌కు బీజేపీ విజ్ఞప్తి చేయనున్నది. బీజేపీఎల్‌పీ సమావేశానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు.

## ప్రజాస్వామిక తెలంగాణే మా లక్ష్యం: మర్రి శశిధర్ రెడ్డి

కరీంనగర్ :కేసీఆర్ ప్రభుత్వాన్ని ఫామ్ హౌస్ కు పరిమితం చేసే సమయం ఆసన్నమైందని బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. ఈనెల 15న జరిగే బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు రావాలని పిలుపునిస్తూ కరీంనగర్ టవర్ సర్కిల్లో బీజేపీ నేతలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంగాడు కృష్ణారెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామిక తెలంగాణ కోసమే బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టారని తెలిపారు. 15న జరిగే బహిరంగ సభతో బీజేపీ శక్తి చూపెడుదామని.. సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కుటుంబ పాలనలో బందీ అయిన తెలంగాణ తల్లి విముక్తి, ప్రజాస్వామిక తెలంగాణే తమ లక్ష్యమని అన్నారు.



## చంద్రయాత్రకు 'బాల్ వీర్'..
## 26 ఏళ్ల దేవ్ జోషికి అరుదైన అవకాశం



బాల్ వీర్' పాత్రలో ఆబాలగోపాలాన్ని అలరించిన టీవీ నటుడు దేవ్ జోషిని అరుదైన అవకాశం వరించింది. వచ్చే ఏడాది (2023 సంవత్సరంలో) చంద్రుడి యాత్రకు వెళ్లనున్న స్పేస్ ఎక్స్ రాకెట్లో ఆయన బెర్త్ ఖరారైంది. జపాన్ కు చెందిన బిలియనీర్ యుసాకూ మేజావా తనతో పాటు మరో 8 మందిని మూన్ టూర్ కోసం ఎంపిక చేశారు. ఈజాబితాలో మన దేశానికి చెందిన టీవీ నటుడు 26 ఏళ్ల దేవ్ జోషి పేరు కూడా ఉంది. ఈ తరుణంలో ఇన్ స్టాగ్రామ్ వేదికగా దేవ్ జోషి స్పందించారు. ఈ గొప్ప చారిత్రక ప్రాజెక్టులో భాగమయ్యే అవకాశం దక్కినందుకు గర్వంగా ఉందన్నారు. "జీవితం నన్నెప్పుడూ కొత్త కొత్త అవకాశాలతో ఆశ్చర్యపరిచింది. నేనెప్పుడూ కలలోనూ ఊహించని మరో గొప్ప అవకాశం నన్ను వరించింది. భారత దేశం తరపున ఈ ప్రాజెక్టులో పాల్గొనబోతున్నందుకు చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొంటూ జోషి తన ఇన్ స్టా ఖాతాలో పోస్ట్ చేశారు. మూడేళ్ల వయసు నుంచే సీరియళ్లలో నటించడం ప్రారంభించిన దేవ్ జోషికి 2019 సంవత్సరంలో 'బాల్ శక్తి పురస్కార్' వచ్చింది.

Our Voice
అంబేడ్కర్ TV
(మాస్టర్ కీ టీవీ)
Our Right
(A UNIT OF JAI B BHOOMI NEWS CHANNEL LTD)
CIN NO: U7999TG2018PLC128263
GSTN:36AAECJ3935G1ZK, PAN : AAECJ3935G
https://youtube.com/c/MasterkeyTvNews
ambedkartvchannel2018@gmail.com

డా. బి. ఆర్. అంబేడ్కర్ ఆశయ మిషన్ లో భాగస్వామ్యులు అవ్వండి

మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి. ఆర్. అంబేడ్కర్ ఆలోచనా విధానమైనటువంటి పే బ్యాక్ టూ సొసైటీ, అను ఆశయంతో 2001 లో స్నేహ క్లబ్ గా ప్రారంభమై 15 సంస్థలను ఒకదాని తరువాత ఒకటి బ్యాంకింగ్, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మొదలగు సంస్థలను స్నేహ గ్రూప్ గా నిర్మించి ఇప్పుడు బహుజనుల కొరకు మాస్టర్ కీ TV ఛానెల్(అంబేడ్కర్ టీవీ ) ను స్నేహ గ్రూప్ లో భాగంగా నిర్మించ తలపెట్టాము. గత 21 సంవత్సరాలనుండి నమ్మకానికి మారుపేరుగా నిలిచి బ్రాండ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నది స్నేహ గ్రూప్.

"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు,
బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు" - డా. బి. ఆర్. అంబేడ్కర్

భారత దేశంలో ఈ మాస్టర్ కీ టీవీ ఛానల్ (అంబేడ్కర్ టీవీ) ప్రత్యేక ఛానల్ ఎందుకంటే?
1) బహుజనుల ఉద్యోగుల, సామజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్న సమస్యల మీద ఫోకస్ చేయటానికి.
2) TV స్క్రీన్ మీద బుద్ధుడు, పూలే, అంబేడ్కర్ ఫొటోలతో 24/7 కనిపిస్తూ, స్ఫూర్తిని నింపటానికి.
3) మండలాలు/నియోజకవర్గము వారీగా బహుజన నాయకులకు అంబేడ్కర్ టీవీ ఛానల్ యాజమాన్యులుగా చేయటానికి.
4) 100% బహుజనవాదముతో నడుస్తున్న ఛానల్.
5) ఈ దేశాభివృద్ధి కోరుకొనే ఎస్సి ఎస్టీ బీసీ, మైనారిటీ మరియు అభ్యుదయవాదుల వార్తలను ప్రసారం చేస్తున్న నెంబర్ -1 ఛానెల్.
6) ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పూలే, అంబేడ్కర్ల స్వేచ్ఛా వార్త విప్లవం.
7) 2025-26 తర్వాత మరాఠి, హిందీ, ఇంగ్లీష్ మరియు ఇతర బాషలలో అంబేడ్కర్ టీవీ ఛానెల్ ను తీసుకు రావడానికి.
8) డా. బి. అర్. అంబేడ్కర్ గారు కోరుకున్న మాస్టర్ కీ ని సాధించి ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం పనిచేస్తున్న పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లాంటి సంస్థల యొక్క వార్తలకు ప్రాధాన్యం కల్పించటానికి.

మన మాస్టర్ కీ టీవీ కేబుల్ ఛానల్ ని , శాటిలైట్ టీవీ లైసెన్స్ పొందేందుకు ప్రణాళిక రచిస్తూ, వాటికి ప్రభుత్వం నిర్దేశించిన షరతులను నెరవేర్చడం కోసం బహుజనులందరిని TV ఛానల్ లో బాగస్వామ్యులుగా చేయటానికి నిర్ణయించడం జరిగింది. ప్రతి ఒక్క వాటా/సభ్యత్వం ఒక్కింటికి రు. 1000 చొప్పున కనీసము 10కి (10,000 రూపాయలు)తక్కువ కాకుండా, ఎన్ని వాటాలు/ సభ్యత్వాలు కావాలంటే అన్ని వాటాలు/ సభ్యత్వాలు ఇవ్వటానికి నిర్ణయించడం జరిగింది. మీకిచ్చిన వాటాలను అమ్మదలుచుకుంటే 2025 -26 సం. తరువాత, మార్కెట్ రేటు ప్రకారం అమ్మి నగదు చేసుకొనవచ్చును.
ఈ మిషన్ను విజయవంతం చేయడానికి మీ ఉద్యోగ సంఘాలను, ఉద్యోగులను, సామాజిక మరియు రాజకీయ వేత్తలను, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులను ఆహ్వానిస్తున్నాం. డి మాట్ అకౌంట్ ఓపెన్ చేసే బాధ్యతను కంపెనీ తీసుకుంటుంది.

మన సంస్థలను మనమే నిర్మించుకోవాలనిడా. బి. ఆర్. అంబేడ్కర్ మాటలను నిజం చేసే క్రమంలోప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మనవి.

Dr.K. శివ భాగ్య రావు, IRS-vrs Chairman | డా. గూడూరు సీతా మహాలక్ష్మి AP State Incharge (PARS) | డా. జె.బి.రాజు, IIS-vrs Managing Director

హైదరాబాద్ : CH.విజయ్ - 7660027682
వైజాగ్ : అల్లాడి పున్నారావు- 9581616209
విజయవాడ-1 : నమ్మి అప్పారావు -9440137451
విజయవాడ-2: అంబెద్కర్-9652364840
-:బ్రాంచ్ ఆఫీస్‌లు:-
పొన్నూరు : P. ప్రకాశం - 8639287100
బాపట్ల : K. వరప్రసాద్ - 9440320562
కర్లపాలెం : K.రాజేశ్వర రావు -7732078794
చెరుకుపల్లి : Ch.డేవిడ్ - 8374268989

CORPORATE OFFICE: 6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
E-mail : ambedkartvchannel2018@gmail.com | website :www.ambedkartv.org | Tel : 040-23233989,7660027681
https://youtube.com/c/Masterkeytvchannel

## సాంకేతిక యుగంలో అవకాశాలకు కొదువలేదు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

మనం ఎదగాలని చెప్పారు. ఔత్సాహికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.తెలంగాణ విద్యాసంస్థలతో ప్రపంచ స్థాయి సంస్థలు ఒప్పందం కుదుర్చుకుంటున్నాయని తెలిపారు. అమెజాన్ లాంటి కంపెనీలు మన పిల్లలకు అత్యధిక జీతాలు ఇస్తున్నాయని చెప్పారు. విదేశీ విద్య కోసం రూ.20 లక్షలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు.యూనివర్సిటీలో ఉన్న చెరువును బాగుచేయించే బాధ్యత తనదన్నారు. మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీళ్లు క్యాంపస్‌కు రావాలన్నారు. సైన్స్ బ్లాక్ ఏర్పాటుకు రూ.5 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. విద్యార్థుల కోసం ప్రత్యేక దవాఖాన ఏర్పాటు చేస్తామన్నారు. ట్రిపుల్ ఐటీకి ఎప్పుడు పిలిస్తే అప్పుడు వస్తానన్నారు.

**బాసర ఆర్జీయూకేటీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేసిన మంత్రి కేటీఆర్**

బాసర ట్రిపుల్ ఐటీ ఐదో స్నాతకోత్సవం సందర్భంగా ఆర్జీయూకేటీ అధికారులతో మంత్రులు సమావేశమయ్యారు. గత పర్యటన సందర్భంగా తామిచ్చిన హామీలు పురోగతిపై మంత్రి కేటీఆర్ అధికారులతో చర్చించారు. క్యాంపస్‌లో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ట్రిపుల్ ఐటీకి సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు.అంతకుముందు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, యూనిఫాంలు అందజేశారు. హాస్టల్ బిల్డింగ్‌పై సోలార్ ప్లాంటును మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అదేవిధంగా మంత్రుల సమక్షంలో టీహబ్ ప్రతినిధులు ఆర్జీయూకేటీ అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.

## దంత వైద్య విద్యార్థి కిడ్నాప్ 6 గంటల్లోనే చేదించిన పోలీసులు

### కిడ్నాప్ చేసిన వారిలో 32 మంది అరెస్టు నవీన్ రెడ్డి కోసం ముమ్మర గాలింపు



ఇబ్రహీంపట్నం, (డిసెంబర్ 10) : రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో కలకలం రేపిన దాడి, దంత వైద్య విద్యార్థిని వైశాలి అపహరణ కేసు కథ సుఖాంతమైంది. పోలీసులు కిడ్నాప్ కేసును 6 గంటల్లోనే ఛేదించి యువతిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. సత్వరం స్పందించిన పోలీసులు ప్రత్యేక బృందాలతో కిడ్నాప్ చేసిన వారిలో ప్రధాన నిందితుడు నవీన్ రెడ్డి తో సహా 32 మందిని అరెస్టు చేశారు.పెళ్లి నిశ్చితార్థం రోజున యువతి కిడ్నాప్ ఉద్రిక్తతకు దారితీసింది. ప్రేమించిన అమ్మాయి మరొకరితో పెళ్లికి సిద్ధపడిందని ఆ యువతిని నవీన్ రెడ్డి అపహరించుకుపోయిన సంఘటన రాష్ట్ర రాజధాని శివారు మన్నెగూడలో కలకలం సృష్టించింది. ఆమె ఇంట్లోకి నవీన్ రెడ్డి అనుచరులు దౌర్జన్యంగా ప్రవేశించిన బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. అడ్డుకోబోయిన కుటుంబ సభ్యులు పొరుగు వారిపై కర్రలు, కత్తులతో దాడిచేశారు. శుక్రవారం యువతి తల్లిదండ్రులు బంధువులు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. కిడ్నాప్ చేసిన యువకుడి టీ దుకాణాన్ని తగులబెట్టారు. పోలీసులు సంఘటన జరిగిన 6 గంటల లోపే రాపిడ్ యాక్షన్ తో అమ్మాయిని రక్షించారు. 32 మంది నిందితులను అరెస్టు చేశారు.నవీన్‌రెడ్డి బృందం కిడ్నాప్ చేసిన యువతిని సంఘటన జరిగిన 6 గంటలలోపే యువతి తల్లిదండ్రులకు ఫోన్ చేయగా ఫోన్ సిగ్నల్ ఆధారంగా రక్షించామని రాచకొండ అదనపు సీపీ సుధీర్‌బాబు శుక్రవారం రాత్రి పొద్దుపోయాక వెల్లడించారు. “ఆమెను భయపెట్టి కిడ్నాప్ చేసి కొట్టడం జరిగిందన్నారు. ఆమె తీవ్రమైన షాక్‌లో ఉందన్నారు. ఇప్పటికే నవీన్ రెడ్డితో సహా 32 మందిని అరెస్టు చేశామని తెలిపారు.

## మూడు రోజుల పాటు అక్కడక్కడా మోస్తారు వర్షాలు.. పెరిగిన చలి తీవ్రత

హైదరాబాద్, : రానున్న మూడు రోజులు గజగజా వణికించే చలితోపాటు రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 12 వరకు తేలికపాటి జల్లులు కురుస్తాయని పేర్కొంది. 13న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పలు జిల్లాల్లో కురుస్తాయని హెచ్చరించింది. తూర్పు దిశ నుంచి తెలంగాణ వైపు గాలులు వీస్తుండడంతో రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా చలి ప్రభావం ఎక్కువగా ఉండనుందని వాతావరణ కేంద్రం తెలిపింది.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదిలి తుఫాన్‌గా మారిందని వెల్లడించింది. తుఫాన్ కారణంగా చలికి తోడు శీతలగాలులు వీస్తుండడంతో చలి తీవ్రత అధికంగా ఉంటోంది. రెండు, మూడు రోజులుగా చలి రాష్ట్రాన్ని గజగజ వణికిస్తోంది. సాయంత్రం 5 దాటితే బయట తిరగలేకపోతున్నామని, ఇక ఉదయం 10 తర్వాతనే చలి తీవ్రత తగ్గుతోందని ప్రజలు వాపోతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి తదితర జిల్లాలు చలిగుప్పటి వణికిపోతున్నాయి.

# అభివృద్ధిలో దూసుకెళ్తున్న మధిర మున్సిపాలిటీ...

### మున్సిపల్ చైర్మన్ మొండితోక లతా జయకర్ చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం...





మధిర(ప్రజాపాలన ప్రతినిధి): మధిర మున్సిపాలిటీ అభివృద్ధి లో దూసుకెళ్లడం పట్ల ప్రజానీకం చైర్మన్ మొండితోక లతా జయకర్ చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.మూడున్నర సంవత్సరాల పరిపాలనలో మున్సిపాలిటీ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న మున్సిపల్ చైర్మన్ లత అనతి కాలంలోనే మున్సిపాలిటీ ప్రజల మనసును చూరగొన్నారు.

జెడ్పి చైర్మన్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ విస్తృత పర్యటన..

మధిర పట్టణంలో గురువారం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలిసి మున్సిపల్ చైర్మన్ లతా విస్తృతంగా పర్యటించారు.అందులో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను పరిశీలించారు ముందుగా మధిర టుఅంబారుపేట మధ్య చెరువు కట్ట పై జరుగుతున్న ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడనుండి బస్ స్టాండ్ రోడ్డు లో నిర్మించిన పట్టణ ప్రకృతి వనం అభివృద్ధి పనులు పరిశీలించారు అలానే మధిరపట్టణంలోని మెయిన్ రోడ్డు నందు తెలంగాణ తల్లి విగ్రహం నుండి తేళ్ల వసంతయ్య స్కూల్ వరకు ఏర్పాటు చేయనున్న సెంట్రల్ డివైడర్ %ద% లైటింగ్‌పనులు పరిశీలించారు. అలానే మధిర మున్సిపల్ కార్యాలయం పక్కన వీధి వ్యాపారులకు కేటాయించిన స్థలంలో జరుగుతున్న పనులు పరిశీలించారు.అక్కడ నుండి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా జరుగుతున్న వెజ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించారు.ముఖ్యమంత్రి, మంత్రి సహకారంతో మధిర లో మరిన్ని అభివృద్ధి పనులు : మున్సిపల్ చైర్మన్ లత ఈ సందర్భంగా ప్రజా పాలన,స్నేహ టీవీ విలేకరులతో మున్సిపాలిటీ చైర్మన్ లత ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేసే సంక్షేమ ఫలాలు,పథకాలు ప్రజలకు ఉపయోగపడుతూ రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు, ఎమ్మెల్సీ తాత మధు అదేవిధంగా ప్రజాప్రతినిధులు వారి ఆదేశాలతో మున్సిపాలిటీకి అభివృద్ధికి పాలకవర్గంప్రజల సహకారంతో మూడు సంవత్సరాలు మున్సిపాలిటీగా పనిచేశామని అందరికీ ఆమె అభినందనలు తెలిపారు.హొ ఇంక ముందు మున్సిపాలిటీలో వచ్చదనం, పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు మేలైన మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగాహొతెలంగాణ ప్రభుత్వం తోడ్పాటుతో మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలన్న తపన. ఇంటింటికి మంచినీటిని ఏర్పాటు,తడి చెత్త,పొడి చెత్తను పంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డు తరలింపు, ,మన పట్టణం,మనబడి కార్యక్రమాలు పెండింగ్ పనులు పూర్తి చేసుకుంటూ పట్టణం అభివృద్ధిలో పట్టణ సెంట్రల్ లైటింగ్ పట్టణంలో విద్యుత్ కరుణ వచ్చదనం పరిశుభ్రత అన్ని ప్రాంతాల్లో మొక్కలు నాటడం పట్నంలోని ఫ్లవర్ బ్రిడ్జికింద పార్కింగ్ ఆర్టీసీ స్టాండ్ పిల్లల కోసం అనేక రకాల ఉయ్యాల బల్లలు గ్రీన్ పార్క్ ట్యాంక్ బండ్ల నిర్మాణం సమీకత మార్కెట్ చిరు వ్యాపారస్తులకి శాశ్వత వ్యాపారం స్థలం చూపించడంలో అనేక పనులు చేసుకుంటూ రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పార్లమెంట్ సభ్య లు నామా నాగేశ్వరరావు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ఎమ్మెల్సీ తాతా మధు వారి సహకారంతో అభివృద్ధిలో ముందుకు వెళ్తామని రాబోయే రోజుల్లో మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తామని దీనికి పాలకవర్గ సభ్యులు ఎంతో సహకరించారని ముందు ముందు పాలకవర్గంతో కలిసి కెసిఆర్ ప్రభుత్వం పెట్టే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలాగా పనిచేస్తామని మధిర మున్సిపాలిటీ లో అన్ని ఏరియాల్లో సమస్యలు ఏమన్నా ఉంటే మా దృష్టికి వచ్చిన యెడల చర్యలు తీసుకుంటామని మున్సివల్ చైర్మన్ లత పేర్కొన్నారు.

# తెలంగాణలో కొలువుల జాతర

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు సంబంధించి నియామక ప్రక్రియ చేపట్టాలని రోడ్లు భవనాల శాఖను కేబినెట్ ఆదేశించింది. దాంతో పాటు సత్వరమే పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది.

**కొత్త కార్యాలయాలు ఏర్పాటు..**

పెరిగిన నూతన ఉద్యోగాలతో పాటు, ఆర్ అండ్ బీ శాఖలో పరిపాలన బాధ్యతల వికేంద్రీకరణకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యాలయాల నిర్మాణం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆర్ అండ్ బీ శాఖ లోని, రోడ్లు, భవనాలు, ఎలక్ట్రికల్, జాతీయ రహదారుల విభాగాల్లో%ూ% 3 చీఫ్ ఇంజనీర్ కార్యాలయాలను, 10 సర్కిల్ కార్యాలయాలను, 13 డివిజన్ కార్యాలయాలను, 79 సబ్ డివిజన్ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి శాఖను కేబినెట్ ఆదేశించింది.

**రోడ్ల మరమ్మతులకు రూ. 1865 కోట్లు..**

అదే సందర్భంలో రోడ్లు భవనాల శాఖను మరింత పటిష్ట పరిచేందుకు ప్రజావసరాల దృష్ట్యా పనులు చేపట్టేందుకు ఈ ఆర్థిక సంవత్సరానికి అదనంగా నిధులను కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. ఇందులో భాగంగా.. కాలానుగుణంగా చేపట్టే రోడ్ల మరమ్మతుల కోసం రూ. 1865 కోట్లను మంజూరు చేసింది. వానలు, వరదలు తదితర ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా రోడ్లు తెగిపోవడం, కొట్టుకుపోవడం వంటి సందర్భాల్లో ప్రజా రవాణా సౌకర్యాన్ని మెరుగు పరిచే దిశగా తక్షణమే పనులు చేపట్టేందుకు గాను.. రూ. 635 కోట్ల నిధులను కేటాయిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది.

**డీఈఈ నుంచి సీఈ వరకు స్వతంత్ర నిర్ణయాధికారానికి కేబినెట్ ఆమోదం**

వానలు వరదలు తదితర ప్రకృతి విపత్తుల సందర్భంలో, ప్రజావసరాలకు అనుగుణంగా, అసౌకర్యాన్ని తొలగించి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టేందుకు వీలుగా కింది స్థాయి డీఈఈ నుంచి పైస్థాయి సీఈ వరకు స్వతంత్ర నిర్ణయాధికారానికి కేబినెట్ ఆమోదించింది. ఇందులో భాగంగా%ూ% విచక్షణతో కూడిన స్వీయ నిర్ణయాలను తీసుకుని పనులు చేపట్టేందుకు డీఈఈకి ఒక్క పనికి రూ. 2 లక్షలు (సంవత్సరానికి రూ. 25 లక్షలు), ఈఈకి రూ. 25 లక్షల వరకు (ఏడాదికి రూ.1.5 కోట్లు), ఎస్ఈ పరిధిలో రూ. 50 లక్షలు (సంవత్సరానికి రూ. 2 కోట్లు), సీఈ పరిధిలో రూ. 1 కోటి వరకు (సంవత్సరానికి రూ. 3 కోట్ల వరకు) పనులు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అత్యవసర సమయాల్లో ఈ పనులను అవసరమైతే నామినేషన్ పద్దతుల్లో చేపట్టేందుకు అధికారాలను కల్పించింది. ఇందుకోసం..ఏడాదికి రూ. 129 కోట్లు ఆర్ అండ్ బీ శాఖ ఖర్చు చేసేందుకు కేబినెట్ అవకాశం కల్పించింది.ఇదే పద్దతిని అనుసరిస్తూ.. భవనాల విభాగంలో కూడా అత్యవసర సమయాల్లో రిపేర్లు తదితర ప్రజావసరాల కోసం ఖర్చు చేసేందుకు అవకాశం కల్పించింది. అత్యవసర పనులు చేపట్టేందుకు పరిమిత నిధులతో స్వీయ నిర్ణయాధికారాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు తగ్గట్టుగా నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది.

**పోలీసు శాఖలో 3,966 కొత్త పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం**

రాష్ట్ర పోలీసు శాఖలో కొత్త పోస్టుల భర్తీకి తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రంలో పోలీసు శాఖను మరింత పటిష్ఠం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. పెరుగుతున్న సాంకేతికత, మారుతున్న సామాజిక పరిస్థితులలో, నేరాల తీరు కూడా మారుతున్న నేపథ్యంలో నేరాల అదుపునకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలనీ, అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాలని మంత్రివర్గం నిర్ణయించింది. నార్కోటిక్ డ్రగ్స్, గంజాయి తదితర మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్‌ను దెబ్బతీస్తూ శాంతిభద్రతల సమస్యగా పరిణమిస్తున్నాయనీ కేబినెట్ చర్చించింది.డ్రగ్స్ నేరాలను అరికట్టి నిర్మూలించేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, తెలంగాణ సైబర్ సేఫ్టీ బ్యూరో పరిధిలో 3,966 పోస్టులను వివిధ కేటగిరీలలో భర్తీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నియామక ప్రక్రియ చర్యలు చేపట్టాలని రాష్ట్ర హెూంశాఖను కేబినెట్ ఆదేశించింది.వీటితోపాటు.. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో.. శాంతిభద్రతలను మరింతగా మెరుగు పరిచేందుకు, పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి, నూతన పోలీస్ స్టేషన్లు, నూతన సర్కిల్ లు, నూతన డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**బీసీ గురుకులాల్లో 2,591 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం**

తెలంగాణ మంత్రివర్గం మహాత్మా జ్యోతి బాఫూలే బీసీ గురుకుల విద్యాసంస్థలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. బీసీ గురుకులాల్లోని పలు విభాగాల్లో పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. మొత్తం 2,591 నూతన ఉద్యోగాల నియామకాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా ప్రారంభించిన 4 జూనియర్ కాలేజీలు, 15 డిగ్రీ కాలేజీలు, 33 రెసిడెన్షియల్ పాఠశాలలల్లో టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ విభాగాల్లో, అవసరమైన మేరకు ఈ నూతన నియామకాలను చేపట్టాలని కేబినెట్ ఆదేశించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, తెలంగాణ సైబర్ సేఫ్టీ బ్యూరో పరిధిలో 3,966 పోస్టులను వివిధ కేటగిరీలలో భర్తీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నియామక ప్రక్రియ చర్యలు చేపట్టాలని రాష్ట్ర హెూంశాఖను కేబినెట్ ఆదేశించింది. రోడ్లు భవనాల శాఖలో పెరిగిన పనికి అనుగుణంగా శాఖను పునర్ వ్యవస్థీకరించేందుకు కేబినెట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆర్ అండ్ బీ శాఖలోని పలు విభాగాల్లో మొత్తం 472 అదనపు పోస్టులను కేబినెట్ మంజూరు చేసింది.

## అన్నదానం సమన్ దానం త్రిలోకేషు న విధతే

### అన్నదానం శ్రేష్ఠమైనది మరియు ఏ దానానికి సాటిలేనిది



అన్నదానం రూపంలో పేదలకు, యాచకులకు అన్నదానం చేయడం పుణ్యం. దీంతో మనసుకు ఆనందం, ప్రశాంతత లభిస్తాయి. ఆత్మ ఆనందంగా ఉంటుంది. దానధర్మాలు చేయడం మానవజాతి యొక్క అతి పెద్ద మరియు పవిత్రమైన కర్తవ్యం. దానిని విధిగా భావించి ఇవ్వాలి, ప్రతిఫలంగా ఏదైనా పొందాలనే కోరిక ఉండకూడదు.అన్నదానం గొప్ప దానం. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు చేతినిండా ఆహారం ఇస్తే దేశంలోని ఏ పేదవాడు కూడా ఆకలితో నిద్రపోవాల్సిన అవసరం ఉండదు. వేదాంతశాస్త్రంలో కూడా ప్రతి తిథి పర్వదినాన స్నానమాచరించిన తర్వాత దానానికి గల విశేష ప్రాధాన్యత గురించి చెప్పబడింది. యోగ్యుడైన వ్యక్తికి భక్తితో చేసిన దానం తదుపరి జన్మలలో తరచుగా దాని ఫలాలను పొందుతుందిసంవత్సరం చివరి నెల కావడంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వికలాంగులతో భోజనం %ద% బట్టల పంపిణీతో కాసేపు గడిపి సికింద్రాబాద్‌లోని వికలాంగుల ఇంటి నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. సచిన్ ఖాంకే- సామాజిక కార్యకర్త, సికింద్రాబాద్ కంటోన్మెంట్




## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ:20,000 వితరణ ఇచ్చిన తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్



బూర్గంపాడు (ప్రజా పాలన.) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ ధోని అనే వ్యక్తి ఇటీవల సారపాక మసీదురు రోడ్డులో లారీ ప్రమాదంలో మృతి చెందాడు ఆ కుటుంబం పెద్దదిక్కు లేక నానా ఇబ్బందులు కష్టాలు ఎదుర్కొంటున్నారు ఈ నేపథ్యంలో శనివారం తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబానికి మేము అండగా ఉంటామని యూనియన్ నాయకులు భరోసాని ఇచ్చారు. శనివారం ఆ కుటుంబ సభ్యులకు అధ్యక్షులు కడారి కృష్ణ కార్యదర్శి ఆకుల రఘు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యూనియన్ తరపున ప్రతి ఒక్క పేద కుటుంబానికి అండగా ఎల్లప్పుడూ టెక్నీషియన్లు ఉంటారని వారు తెలియజేశారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ యూనియన్లు సభ్యులేనని ప్రతి ఒక్కరికి లేబర్ వస్తున్న ఆర్థిక సహకారాల గురించి తెలుసుకోవాలని అందరూ సభ్యులుగా చేరాలని సూచించారు తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ ద్వారా పేదలందరికీ కూడా అండగా ఉంటుందని యూనియన్ లో ప్రతి సభ్యులకు భరోసాని కల్పిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు కడారి బాబ్జి, కోట శ్రీరామ్ మూర్తి, లక్ష్మీ ఎలక్ట్రికల్స్ అమిత్, జానీ, కొండలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## దాతలు మా పాపకు ప్రాణదానం చేయండి: తల్లిదండ్రుల ఆవేదన



బూర్గంపాడు ( ప్రజా పాలన.)ఈ అమ్మాయి పేరు మాచ్ స్వరూప వయసు 11 సంవత్సరాలు నివాసం సారపాక గాంధీనగర్ ఒడియా క్యాంపు గవర్నమెంట్ స్కూల్లో సెవెంత్ క్లాస్ చదువుకుంటుంది .ఈమెకి గత కొద్దిరోజుల నుంచి ఆరోగ్య సమస్యలు ఉండటం వలన హాస్పటల్లో బ్లడ్ టెస్ట్ చేయగానే బ్లడ్ క్యాన్సర్ అని రిపోర్ట్ రావడం జరిగింది. పాప ప్రజెంట్ బసవతారకు హాస్పిటల్లో ఉండటం వలన ఆరోగ్యశ్రీ మీద ట్రీట్మెంట్ నడుస్తుంది. గానీ ఆమెకి రోజు విడిచి రోజు బ్లడ్ ఎక్కియాల్సి వస్తుంది ఆమె బ్లడ్ గ్రూప్ వచ్చి బి పాజిటివ్ వాళ్లదాన్ని బయట నుంచి తెచ్చుకోవాల్సి వస్తుంది. ఇలా తొమ్మిది నెలలు కంటిన్యూస్గా అమ్మాయికి ట్రీట్ మెంట్ చేయాలి ఆర్థికంగా లేని కుటుంబం వారికి దాతలు ఎవరైనా ఉంటే ఆర్థికంగా సహాయం చేయగలరని ప్రార్థన 6379484892 ఫోన్ పే, గూగుల్ పే బ్యాంక్ అకౌంట్ 39017868142, ఎస్బిఐ ఎస్బిఐఎన్ ఐఎఫ్ఎస్సి 0006113.

## రజనీకుమారి మృత దేహానికి నివాళులర్పించిన అశ్వాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు



బూర్గంపాడు ( ప్రజా పాలన.) : 9వ తారీకు బూర్గంపాడు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరుపల్లి వంశీకృష్ణ తల్లి రజిని కుమరి దురదృష్టశాస్త్రి అకాల మరణం చెందడం జరిగినది. ఈరోజు ఈ విషయాన్ని తెలుసుకున్న అశ్వాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ వల్లూరు పల్లి వంశీకృష్ణ తల్లి ని పరామర్శించి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జాలి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి , వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూది రెడ్డి గోపి, తదితరులు రజిని కుమారి మృతదేహానికి నివాళులర్పించడం జరిగినది.

## రైతు సంక్షేమానికి కృషి చేయండి : ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక : సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని పార్లమెంట్ సభ్యులు, సిద్దిపేట జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల నూతనంగా నియామకమైన దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి కృష్ణులతో పాటు పాలకవర్గంకు ఆయన సన్మానించి అభినందనలు తెలిపారు. రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి సహకారం అందించాలని ఆయన సూచించారు. తమపై నమ్మకంతో మార్కెట్ కమిటీ పాలక వర్గంలో అవకాశం కల్పించినందుకు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి: సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



బోనకల్, డిసెంబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: ఈ నెల 14న సిపిఐ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియమాకాలు, డబుల్ బెడ్రూమ్ ఇల్లు తదితర నినాదాలు ప్రజల పోరాటాలు, త్యాగాలతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ పథకం ప్రారంభించిన నాటి నుండి నూటికి 10 మందికి కూడా అందజేయలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్కార్డులు,ప్రజాసమస్యల పరిష్కారానికై సిపిఐ జిల్లా సమితి పిలుపులో భాగంగా మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఇళ్లులేని పేదలందరికీ డబులెడ్రూం ఇళ్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరారు. ఎన్నో ఎళ్లుగా పెండింగ్లో ఉన్న అర్హులైన పేదలందరికీ రేషన్కార్డులు, పెన్షన్ అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, బొమ్మినేని కొండలరావు, ఏలూరి పూర్ణచంద్, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిలమ్మ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్న మండల వైయస్సార్ టిపి నాయకులు



బోనకల్ ,డిసెంబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి:వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిలమ్మ తెలంగాణలో పాదయాత్రకు బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనుమతి ఇవ్వనందుకు నిరసనగా హైదరాబాద్ లోటస్ పాండ్ వద్ద ఆమరణ దీక్ష చేస్తున్న షర్మిలమ్మను బిఆర్ఎస్ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని మండలంలో వైయస్సార్ పార్టీ నాయకులు, ఖమ్మం జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు దేవుని పట్ల శ్రీనివాస్ శాస్త్రి, మండల అధ్యక్షుడు ఇరుగు జానేషు, మండల యూత్ అధ్యక్షులు మందా నాగరాజు, మండల అధికార ప్రతినిధి మర్రి ప్రేమ్ కుమార్ లు తీవ్రంగా ఖండిస్తున్నాము. బిఆర్ఎస్ పార్టీ ఈ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సీఎం కేసీఆర్ కు లేదా అని, రాష్ట్రాన్ని పరిపాలించలేనివాడు కేంద్రాన్ని పరిపాలిస్తాడట, అమ్మకు బువ్వ పెట్టలేని వాడు చిన్నమ్మకు బంగారు గాజులు చేస్తారట అనే సామెత లాగా కే సి ఆర్ పరిపాలన ఉన్నదని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాప్రస్థానం పాదయాత్రకు వెంటనే అనుమతి ఇవ్వాలని, అరెస్టు చేసిన మా రాష్ట్ర నాయకులను జిల్లా నాయకులను వెంటనే విడుదల చేయాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాప్రస్థాన పాదయాత్రను పర్మిషన్ ఇవ్వని పక్షంలో ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని మండలాలు ఉన్నాయో అన్ని మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద అమర నిరాహార దీక్ష చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## విడాకుల వరకు వచ్చిన జంటను మళ్లీ ఒక్కటిగా చేసిన సిఐ ప్రమీల



వికారాబాద్ బ్యూరో 10 డిసెంబర్ ప్రజా పాలన : పెళ్లి చేసుకుని ఏడాది పూర్తి కాకముందే విడాకుల వరకు వచ్చిన జంటను మళ్ళీ ఒక్కటిగా చేసిన మహిళా పోలీస్ స్టేషన్ సిఐ ప్రమీలను పలువురు అభినందనల పర్వములో ముంచెత్తారు. శనివారం వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ లో ఇరువర్గాల పెద్దలు విడాకులు తీసుకోవాలని ఖచ్చితమైన నిర్ణయంతో వచ్చారు. 8 తేదీ గురువారం వికారాబాద్ జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ లో చేరిన పంచాయతీ... వికారాబాద్ మహిళా సీఐ ప్రమీల తమదైన శైలిలో కౌన్సిలింగ్ చేసి ఇరువర్గాల కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేశారు. సరిగ్గా ఏడాది క్రితమే పెళ్లి చేసుకున్న జంటను పెండ్లి రోజు ఒకటి చేయాలని తపనతో కృషి చేశారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం వరకు ఇరువర్గాల కుటుంబ సభ్యులతో మాట్లాడి సామరస్యంగా అబ్బాయి అమ్మాయితో మాట్లాడి కౌన్సిలింగ్ చేసి ఇద్దరినీ ఒకటి చేసిన సీఐ ప్రమీలకు పలువురు అభినందనల వర్షం కురిపించారు. అనంతరం పూలదండలు కేక్ తెప్పించి దండలు మార్పించి వాళ్ళిద్దరితో కేక్ కట్ చేయించి అబ్బాయి అమ్మాయి వల్ల పేరెంట్స్ తో పోలీస్ స్టేషన్లో మొదటి పెళ్లి రోజు వేడుకలు చేసిన వికారాబాద్ మహిళ సీఐ ప్రమీల. సిఐ ప్రమీల చేసిన పనికి జిల్లా వ్యాప్తంగా పలువురు , రాజకీయ నాయకులు అన్ని వర్గాల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. రోజు అనేక కేసులు చూస్తుంటానని చాలావరకు భార్యాభర్తలను కలపడానికే శాశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఆవేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని కొంచెం టైం తీసుకుని ఆలోచించండి అని కౌన్సిలింగ్ చేసి మళ్లీ కొంచెం సమయం ఇచ్చి పిలిచి మాట్లాడుతానని తెలిపారు. ఇప్పటికే చాలామందిని వృద్ధులను వికలాంగులను చాలా జంటలను ఒకటి చేశానని ఇలా చేయడం చాలా సంతోషకరమని సిఐ ప్రమీల తెలిపారు.

## ఎర్రకోటపై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తాం: ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి డిసెంబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: రానున్న ఎన్నికల్లో దేశ రాజధాని ఎర్ర కోటపై బీ.ఆర్.ఎస్ జెండా ఎగుర వేస్తామని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడారు,పట్టణంలో దశాబ్ద కాలంగా నెలకొన్న భు పట్టాల సమస్య, సింగరేణి స్థలాల్లో నివేసించే వారికి ఇంటి పట్టాల ప్రక్రియ వేగవతం చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలుఅందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. దళిత బంద్ పథకం అమలు,పై ఎవరైనా కమిషన్లు అడిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ వై యస్ ఆర్ టి పార్టీ నాయకురాలు షర్మిల తెలంగాణ ఎమ్మెల్యే లపై పనికట్టుకుని ఆరోపణలు చేస్తున్నారని, బిజెపి కోవర్ట్ గా పనిచేస్తున్న షర్మిలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రానున్న రోజుల్లో ప్రజలేతనకు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత , వైస్ చైర్మన్,బి సుదర్శన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## అఫిలియేషన్ లేని కాలేజీలపై దాడి

నిజామాబాద్, డిసెంబర్ 10, :ఇంటర్మీడియట్ బోర్డు పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు ముగిసింది.నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో 10 వరకు జూనియర్ కళాశాలలు ఎలాంటి అఫ్లియేషన్‌లు లేకుండానే రన్ అవుతున్నాయి. ఒక్క నిజామాబాద్‌లోనే 8 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. అందులో రెండు జూనియర్ కళాశాలలో జీరో అడ్మిషన్‌లు కాగా.. నవిపేట్‌లో ఒకటి సహకార కళాశాల కాగా మిగిలిన ఐదు జూనియర్ కళాశాలలో అడ్మిషన్‌లు ఉన్నాయి. నిజామాబాద్ నగరంలో క్రిసెంట్ జూనియర్ కళాశాల, ఆర్మూర్‌లో విజేత, బోదన్ పట్టణంలో మాస్టర్స్, చైతన్య, స్టాండర్డ్ కళాశాలలకు అఫ్లియేషన్ లేవు. అక్కడ సుమారు 700 మంది విద్యార్థులు ఇంటర్ చదువుతున్నారు. కామారెడ్డి జిల్లాలో రెండు జూనియర్ కళాశాలలకు అఫ్లియేషన్ లభించలేదు. ప్రస్తుతం రూ.500 ఆపరాధ రూసుముతో ఫీజులు చెల్లించాలని బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. కానీ బోర్డు ఇప్పటికి కొన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు అఫ్లియేషన్ ఇవ్వలేదు. విద్యా సంవత్సరం ముగింపుకు మరో మూడు నెలలు గడువు ఉన్నప్పటికి అఫ్లియేషన్ల విషయంలో బోర్డు నాన్చుడు ధోరణితో వేల మంది విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల దాటవేత ధోరణితో అఫ్లియేషన్ల విషయం ఎటు తేలక.. చాలా మంది విద్యార్థులు గుర్తింపు లేని కళాశాలలో అడ్మిషన్‌లు పొందారు.బోర్డు మాత్రం వారి ఫీజు స్వీకరించలేదు.. కానీ వారికి కళాశాలల యాజమాన్యాలు మాత్రం అడ్మిషన్‌లు ఇచ్చి తరగతులు బోధిస్తు ఫీజులను వసూలు చేశారు. విద్యా సంవత్సరంలో పరీక్షలకు హాజరు కావాలంటే ఖచ్చితంగా అఫ్లియేషన్ ఉండాలి. ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు పొందని కాలేజిలలోని అడ్మిషన్‌లను మిక్స్‌డ్ అడ్మిషన్‌లుగా అభివర్ణిస్తున్న బోర్డు అధికారుల తీరుతో నిజామాబాద్ జిల్లాలో వెయ్యిమంది విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. అడ్మిషన్‌లను తీసుకుని దర్జాగా కళాశాలలను నడుపుతున్న.. బోర్డు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీని వలన చాలామంది విద్యార్థులకు తామ కళాశాలలకు బోర్డు గుర్తింపులేదు అన్న విషయం తెలియకపోవడం దారుణం. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులను వసూలు చేసిన సదరు కళాశాలలు.. ఈ విషయాన్ని దాచి ఏకంగా పరీక్ష ఫీజులను వసూలు చేసినట్లు తెలిసింది. ఇప్పుడు సదరు కళాశాలలకు అసలు గుర్తింపు లేదన్న విషయం తెలియడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయంపై నిజామాబాద్ డీఈవో రఘురాజ్‌ను వివరణ కోరగా సంబంధిత కళాశాలల అఫ్లియేషన్‌ల వ్యవహారం ఇంటర్ బోర్డుకే తెలుసని చెప్పారు.

## డెంటిస్ట్ వైశాలి కేసు.. నవీన్ రెడ్డి సహా 16మందిపై కేసు నమోదు



రంగారెడ్డి జిల్లా : ఆదిభట్లలో నిన్న సుమారు వంద మంది అనుచరులతో వచ్చిన నవీన్ రెడ్డి వైశాలి ఇంటిపై, కుటుంబ సభ్యులపై దాడి చేసి ఆమెను తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఈ కిడ్నాప్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో నవీన్ రెడ్డి సహా మొత్తం 16 మందిపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా నిందితులపై పీడీ యాక్ట్ కూడా పెడతామని పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుతం వైశాలి మాట్లాడలేని స్థితిలో ఉందని తెలిపారు. ఓ వైపు వైశాలిని 2021 ఆగస్టులోనే పెళ్లి చేసుకున్నానని నవీన్ రెడ్డి చెబుతుండగా..ఆ మాటల్లో వాస్తవం లేదని వైశాలి తల్లిదండ్రులు తెలిపారు. తమను తమ కూతురిని ప్రేమ పేరుతో నవీన్ రెడ్డి తీవ్ర వేధింపులకు గురి చేశాడని ఆరోపిస్తున్నారు.

ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 11, డిసెంబరు 2022

## భిన్న పార్టీల విజయం, ఓ వెలుగు రేఖ!

ప్రజల్లో సహజ సిద్ధంగా ఉండే ప్రభుత్వ వ్యతిరేకత, గత ఐదున్నర దశాబ్దాలుగా ఎన్నికల ఫలితాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తోంది. అధికార పక్షానికి అది అనేక సమస్యలను సృష్టిస్తోంది. 1967లో భారత జాతీయ కాంగ్రెస్ సర్వాధిపత్యం ముగిసిన తరువాత రాష్ట్రాలలో అనేక ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. ప్రాంతీయ, కాంగ్రేసేతర పార్టీల ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి. కేంద్రంలో కాంగ్రేసేతర ప్రభుత్వాల యుగం 1977లో ప్రారంభమయింది.ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను ఎన్నుకోవడమనేది కేరళలో ఆరంభమయింది. 1990ల నుంచీ రాజస్థాన్, హిమాచల్ప్రదేశ్, ఉత్తర్ప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులో ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ఏర్పడడాన్ని మనం చూశాము. అయితే ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించి వరుసగా మళ్లీ, మళ్లీ అధికారానికి వచ్చిన సమున్నత నాయకులూ ఉన్నారు. కీర్తిశేషుడు ఎమ్.జి.రామచంద్రన్ అటువంటి వారిలో ఒకరు. ఆయన నేతృత్వంలోని అన్నాడిఎంకె తమిళనాడులో 1977%--%87 సంవత్సరాల మధ్య వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చింది. జయలలిత నేతృత్వంలో కూడా అన్నాడిఎంకె వరుసగా రెండుసార్లు ఎన్నికలలో విజయం సాధించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ 2000 సంవత్సరం నుంచీ వరుసగా ఐదు పర్యాయాలు జయపతాక నెగురవేసింది. గుజరాత్లో 1998 నుంచీ భారతీయ జనతా పార్టీయే అధికారంలో (2002 నుంచి ముఖ్యమంత్రి గానూ, ఆ తరువాత వాస్తవంగా రాష్ట్రాధికారాన్ని చెలాయిస్తున్న నరేంద్ర మోదీ నాయకత్వంలోనూ తిరుగులేని విజయాలు సాధిస్తూ వస్తోంది) ఉన్నది.నిశ్చిత పరిస్థితులలో, నిర్దిష్ట నాయకుల పాలనలో ప్రభుత్వ వ్యతిరేకత అనేది ఒక బలహీనతగా కాకుండా ఒక సానుకూల శక్తిగా పనిచేస్తున్నట్టు కనిపిస్తోంది. ఈ రాజకీయ దృగ్విషయాలను రాజకీయ పరిశీలకులు, సామజిక మనోవైజ్ఞానికులు, ఎన్నికలలో ప్రజలు ఓటు వేస్తున్న తీరు తెన్నులను అధ్యయనం చేసే సెఫాలజిస్టు జాగ్రత్తగా విశ్లేషించవలసిన అవసరమున్నది. ఇటీవల గుజరాత్, హిమాచల్ప్రదేశ్ శాసనసభా ఎన్నికలబీ ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల మీద నా అభిప్రాయాలు, ఆలోచనలు మీతో పంచుకోదలుచుకున్నాను. అవి: (1) అధికారంలో ఉన్న రాజకీయ పక్షాలు తమ ఐదేళ్ల పాలనలో, తదుపరి ఎన్నికలలో వ్యయాలకు గాను భారీ మొత్తాలలో నిధులు సంచయించుకుంటున్నాయి. రాజకీయ దురంధరులు, పాలనాదక్షులు అయిన కామరాజ్ నాడార్, ఎస్. నిజలింగప్ప, కాసు బ్రహ్మానంద రెడ్డి, ఇఎమ్ఎస్ నంబూద్రిపాద్, హితేంద్ర దేశాయి, వైబి చవాన్, మోహన్లాల్ సుఖాడియా, జ్యోతిబసు మొదలైన వారి పాలనలో అటువంటి వ్యవహారాలు జరిగేవి కావు. (2) పాలక పక్షాలు ఉద్యోగులు, అధికారులను ముఖ్యంగా పోలీసు సిబ్బందిని తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకునేందుకు సంకోచించడం లేదు. అటువంటి అధికార దుర్వినియోగం సాధారణమై పోయింది. గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్లలో ఈ చట్ట విరుద్ధ తతంగాలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి. ఇటీవల ఉత్తర్ప్రదేశ్లోని రాంపూర్ శాసనసభా ఉప ఎన్నికలో పోలింగ్ శాతం ఇంచుమించు 32 కాగా అదే రాష్ట్రంలోని ఖటౌలి శాసనసభా నియోజకవర్గ ఉప ఎన్నికలో పోల్ అయిన ఓట్లు దాదాపుగా 56 శాతంగా నమోదయింది. మెయిన్ పూరి లోక్సభా నియోజకవర్గ ఉపఎన్నికలోనూ 56 శాతం పోలింగ్ నమోదయింది. రాంపూర్లో పోలింగ్ శాతం అతి తక్కువగా ఉండడానికి కారణం పోలీసు దళాల నిర్వాకాలేనని సమాజ్వాది పార్టీ ఆరోపించింది.(3) తెలివైన, దూరదృష్టి గల రాజకీయ పక్షాలు తమ సంస్థాగత వ్యవహారాలను సమర్థంగా నిర్వహించుకునేందుకు అధునాతన సాంకేతికతలను విరివిగా వినియోగించుకుంటున్నాయి. ఎన్నికల వ్యవహారాల సూక్ష్మ నిర్వహణకు, ముఖ్యంగా పోలింగ్ రోజున అనివార్య కార్యకలాపాల నిమిత్తం బీజేపీ, మరి కొన్ని ఇతర పార్టీలు పోలింగ్ బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకున్నాయి. బీజేపీ అయితే మరో అడుగు ముందుకేసి ఈ సూక్ష్మ నిర్వహణను ఓటర్ల జాబితాలోని ప్రతీ పేజీలో ఉన్న ప్రతీ ఓటరు స్థాయికి విస్తృతపరిచింది. (4) పటిష్ఠ సంస్థాగత వ్యవస్థ ఉన్న పాలక పక్షాలు తమ పార్టీకి 'భౌతిక బలం'ను కూడా సమకూరుస్తున్నాయి. ఎన్నికల సందర్భంలో ఇతర పార్టీల నుంచి ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయి. చట్ట సభల సభ్యులు, అపఖ్యాతి పాలయిన బలవంతులు కూడా అధికార పక్షంలో చేరడం సాధారణమైపోయింది. వివిధ ప్రలోభాలకు వారు లొంగిపోతున్నారు. డబ్బుకు ఆశపడని వారెవరు? ధన లాభం కంటే ఎక్కువగా 'క్షమాభిక్ష'ను ఆశించి ఫిరాయింపులకు తెగిస్తున్నారు. తమపై ఉన్న వివిధ కేసుల నుంచి బయటపడేందుకు అధికార పార్టీ పంచన చేరుతున్నారు. ఇది జరిగిన వెంటనే సదరు 'పెద్ద మనుషుల'పై ఉన్న సకల నేరారోపణల దర్యాప్తును ఒక్కసారిగా నిలిపివేయడం జరుగుతోంది! (5) అధికార పక్షం గత కొద్ది సంవత్సరాలుగా ప్రజల మధ్య చీలికలను సృష్టించేందుకు మతపాచికను ప్రయోగిస్తోంది. ఇది పలు విధాల సంభవిస్తోంది. స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు మతాన్ని నిస్సిగ్గుగా, చతురంగా వాడుకుంటున్నారు. గుజరాత్లో 2012 నుంచి ఇప్పటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థిగా మైనారిటీ వర్గమైన ముస్లింల నుంచి ఒక్క అభ్యర్థినీ నిలబెట్టలేదు. ఉత్తర్ప్రదేశ్లో సైతం ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులలో ముస్లిం మతస్తుడు ఒక్కరూ లేరు. మరి గుజరాత్ జనాభాలో 9.7 శాతం, ఉత్తర్ప్రదేశ్ జనాభాలో 20శాతంగా ఉన్న ముస్లింల నుంచి ఒక్కరినీ తమ అభ్యర్థిగా నిలబెట్టకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? అందునా ఒక జాతీయ రాజకీయ పక్షం ఇలా వివక్షతో వ్యవహరించడం ఎంతవరకు సమంజసం? ముస్లింల అభ్యర్థులను నిలబెట్టకపోవడం ద్వారా ఇతర మత, సామాజిక వర్గాలకు ఒక స్పష్టమైన సందేశాన్ని బీజేపీ పంపింది. ఫలితంగానే ఓటర్లలో మతపరమైన చీలికలు అనివార్యంగా సంభవిస్తున్నాయి. (6) సుపరిపాలన నందించడంలో తమ ఘోర వైఫల్యాన్ని ఉధృత ప్రచారం ద్వారా కప్పిపుచ్చుకునేందుకు అధికార పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ముఖస్తుతి పరాయణులు అయిన పాత్రికేయులు పాలక పక్షానికి అన్ని విధాల తోడ్పడుతున్నారు. స్వతంత్ర మీడియా అనేది పూర్తిగా గతించిన విషయమై పోయింది. ఇప్పుడు మీడియా సంస్థలు (టీవీ చానెల్స్, వార్తాపత్రికలు) పూర్తిగా కార్పొరేట్ కుబేరుల నియంత్రణలో ఉన్నాయి. సామాజిక మాధ్యమాలు స్వేచ్ఛాయుతంగా ఉన్నప్పటికీ నకిలీ వార్తలు, నకిలీ వీడియోలు, పోకిరీ వ్యాఖ్యలతో నిండిపోతున్నాయి.ప్రస్తావిత అంశాలతో పాటు ఇంకా మన సువిశాల సమాజంలోని వేయిన్నొక్క విషయాలు, మరీ ముఖ్యంగా ప్రతి రాష్ట్ర విలక్షణ చరిత్ర, సంస్కృతి ఎన్నికల ఫలితాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్నాయనడంలో సందేహం లేదు. గుజరాత్, ఉత్తర్ప్రదేశ్లను ఒక విచిత్ర శాంతి, ఒక వింత మౌనం ఆవహించాయని నేను భావిస్తున్నాను. అమెరికా రాజనీతిజ్ఞుడు జాన్ ఎఫ్ కెనడీ చాలా ముందు చూపుతో వ్యాఖ్యానించినట్టు ఆ అసాధారణ పరిణామాలు 'సమాధి ప్రశాంతి బానిస మౌనమా'? కాదనే నేను నిజంగా నమ్ముతున్నాను. భిన్నాభిప్రాయాలను రాజ్య వ్యవస్థ పూర్తిగా అణచివేసింది. మీడియా అయితే వాటికి ఎటువంటి చోటునివ్వడం లేదు. ఇవే ధోరణులు భయగ్రస్త మౌనం, శాంతికి దారితీస్తే?! ఒక రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థగా కాకుండా కేవలం ఎన్నికలు జరిగే ప్రజాస్వామ్య సమాజంగా భారత్ మిగిలిపోయే రోజు ఇంకెంతో దూరంలో లేదు. ఇదొక భయావహ, అనివార్యంగా నిష్ఠుర సత్యం.

# భారత జర్నలిజంలో చీకటి యుగం

భారత జర్నలిజంలో స్వర్ణయుగం అనబడేదేదీ లేదు. కాని పరిస్థితి ఇవాళ ఉన్నంత ఘోరంగా మరెప్పుడూ లేదు. జర్నలిజంలోని ప్రతి ఒక్క మంచి అంశాన్నీ వేగంగా ధ్వంసం చేస్తున్నారు. ఇది ఊహించినదే. కాని, ఇవాళ వాస్తవంగా నడుస్తున్నది జర్నలిజంలో 'చీకటి యుగం'. దేశంలో లెక్కలేనన్ని వార్తా చానళ్లు ఉన్నాయి కాని అన్నిటికన్నీ నీతి తప్పి ఉన్నాయి. మన ప్రసారమాధ్యమాల పర్యావరణమే కుప్పకూలిపోయి, ధ్వంసమైపోయి ఉన్నది. ఇవాళ ప్రతి ఒక్కరూ తనను తాను జర్నలిస్టుననే చెప్పుకుంటున్నారు. మరీ ముఖ్యంగా అధికారబలం ఉన్నవారికి సన్నిహితంగా ఉన్నవారు, లేదా వారితో ఉన్నవారు. ఈ దేశంలో జర్నలిజం అణగిపోవడానికి అసలైన కారణం ఈ జర్నలిస్టుల ముఖాలూ, వారి సంస్థలూ కావడం ఒక వైచిత్రి. వారిపట్ల జాగ్రత్తగా, అనుమానంగా ఉండమని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రశ్నలే లేని ఈ జర్నలిస్టులూ, చివరికి ప్రభుత్వమూ కూడ జర్నలిజం గురించి వారి నిర్వచనాన్నే మీ గొంతుల్లోకి తోయడానికి ప్రయత్నిస్తున్నారు.ఎన్డీటీవీతో నాకు ఆసక్తికరమైన జ్ఞాపకాలెన్నో ఉన్నాయి. ఎవరో ఒక వ్యక్తికి కృతజ్ఞతలు చెప్పడం చాల కష్టం. నేను ప్రతి ఒక్కరినుంచీ ఎంతో కొంత తీసుకున్నాను. అందుకు కృతజ్ఞుణ్ని. పెళ్లికూతురు పుట్టింటి నుంచి వెళ్లిపోయేటప్పుడు కన్న ఇంటి కోసం విలపిస్తుంది. మరొక ఇంటికి వెళ్లిపోయాక కూడ కన్న ఇంటిని గుర్తు చేసుకుంటుంది. ఇవాళ నేను ఆ పెళ్లికూతురిలా ఉన్నాను. ఒక టీవీని నిర్మించేది బృందాలే అని ఎన్డీటీవీ నాకు నేర్పింది. యాంకర్లకు ప్రాధాన్యత పెరిగిపోయి వాళ్లు స్టార్లుగా మారాక, ఈ భావన కొంత దెబ్బతిన్నది. అయినా, మీ బృందం ఎంత మంచిదైతే మీ పని అంత మంచిదవుతుందని ఇవాళ కూడ నేను నమ్ముతున్నాను. ఎన్డీటీవీలో అనువాదకుడిగా లాంఛనంగా 1996 ఆగస్టో చేరాను. అంతకు ముందు కూడ, ఎన్డీటీవీలో వీక్షకులు రాసిన చేతిరాత ఉత్తరాలు చదివే పనిచేసేవాణ్ని. ఆ పనిలో చేరిన మనిషి గ్రూప్ ఎడిటర్ అయ్యాడు. అది ఎన్డీటీవీలోనే సాధ్యం. ఇవాళ ఆ మనిషి తన రాజీనామా సమర్పిస్తున్నాడు. నన్ను అంచనా కట్టేటప్పుడు, చాల కింది స్థాయిలో ప్రారంభించానని నా మీద జాలిపడరనే ఆశిస్తాను. చాల కింది స్థాయిలో ప్రారంభించామని చెప్పి సానుభూతి సంపాదించేవాణ్ని కాను నేను. అటువంటివాళ్లు తాను ఎట్లా ఒక చిన్న చాయ్ దుకాణంలో బాల్యం గడిపానో అని హఠాత్తుగా చెపుతుంటారు. అదే సమయంలో అత్యంత ఖరీదైన విమానాల్లో ప్రయాణిస్తుంటారు. నా జీవన ప్రయాణం అసాధారణమైనదని నేను అనుకోను. ఈ దేశంలో ప్రతి ఒక్కరిదీ కష్టభరితమైన జీవితమే.ఇవాళ నేను మీతో టీవీ వీక్షకుల గురించి మాట్లాడదలచాను. వ్యవస్థలూ నిర్మాణాలూ పడిపోవడమూ, సమాజాలను విద్వేష కెరటాలు ముంచెత్తడమూ ఇటీవల మనందరమూ చూస్తున్నాం. కాని ఒక కొత్త వ్యవస్థ రూపుదిద్దుకోవడం నేను కళ్లారా చూశాను. ఆ వ్యవస్థ పేరు పౌరసత్వం. ఎన్డీటీవీ నాకొక అవకాశం ఇచ్చినప్పుడల్లా నేను మీ కోసమే పని చెయ్యడానికి ప్రయత్నించాను. నాకు అందిన అవకాశాన్ని మీ కథలతోనే నింపాను. మీరు మీ ఇళ్లలో, మీ మనసుల్లో నాకోసం ఒక న్యూస్ రూం నిర్మించారు. ప్రపంచవ్యాప్తంగా వీక్షకులు నాకు సహాయపడడానికి ముందుకొచ్చారు. చాలమంది నా పరిశోధనలో సహకరించారు. నాకు సమాచారం అందించారు, నా పొరపాట్లకు మందలించారు, నా కార్యక్రమాల్లో భాగమయ్యారు. నిపుణులు, విద్యార్థులు, ప్రవాసులు, భారతీయులు అందరూ వీక్షకులే. కాని నా సహప్రయాణికులయ్యారు, తమంతట తామే జర్నలిస్టులయ్యారు. ఆ విధంగా వాళ్లు జర్నలిజం అనే ఒక చిన్న ద్వీపాన్ని పరిరక్షించారు. మీ మద్దతు వల్లనే ఎంతోమంది జర్నలిస్టులు యూట్యూబ్ మీద, ట్విట్టర్ మీద ఉండగలుగుతున్నారు. మీరు వెబ్సైట్లకు చందాదారులయ్యారంటే, అవి నిలబడి ఉండడానికి సహాయపడుతున్నారన్నమాట. ప్రజాస్వామిక వ్యవస్థలు బలహీనపడినప్పుడు, న్యాయస్థానాలు కూడ బలహీనపడినట్టు కనబడినప్పుడు, బలోపేతంగా నిలబడినది మీరే. ఇవాళ్టి పరిస్థితులలో జర్నలిజపు అతి పెద్ద వ్యవస్థ మీరే. ఇవాళ జర్నలిజం వివేకవంతులైన వీక్షకులలోనే జీవిస్తున్నది, బ్రహ్మాండమైన భవనాల్లో, సంస్థల్లో కాదు. ఈ కాలంలో మీరు చేస్తున్న అతి పెద్ద సహాయం ఏమంటే, మీరు కఠినమైన ప్రశ్నలు అడిగే జర్నలిస్టుల పక్కన నిలబడుతున్నారు.ప్రజల గొంతును నొక్కేసే శక్తులుండవచ్చు. ప్రజల గొంతును మత విద్వేషంతో నింపే, ప్రజాస్వామ్యాన్ని హత్య చేసే శక్తులుండవచ్చు. కాని మీలో కొందరు నాలో ఆశలు రేకెత్తిస్తున్నారు. ఎందుకంటే, ప్రజాస్వామ్యమనేది చచ్చిపోయినప్పటికీ, సవ్యంగా సాగే ప్రజాస్వామ్యం ఉండాలనే కోరిక మిగిలే ఉంటుంది. అదంతా మీ వంటి బాధ్యతాయుత వీక్షకుల వల్లనే. ఈ కష్ట సమయంలో, అభిమానంతో నా బుగ్గలు పిండిన వృద్ధ స్త్రీలను, నేను ఆరోగ్యంగా ఉండాలని బలవర్ధక ఆహారం అందించినవాళ్లను కృతజ్ఞతతో తలచుకుంటున్నాను. మండుటెండల్లో పని చేస్తున్నప్పుడు నా మీద నీడగా గొడుగులు పట్టుకున్న వాళ్లున్నారు. మీరందరూ లేకపోతే నేననేవాణ్ని ఉండేవాణ్ని కాదు. నాకు పని చేసుకోవడానికి అవధులు లేని స్వేచ్ఛ లభించింది. నా జీవితమే దానిమీద ఆధారపడినట్టుగా నేనా స్వేచ్ఛను కాపాడుకున్నాను. నా కళ్ల ముందే ప్రపంచం మారిపోతూ ఉండగా, టెస్ట్ మ్యాచ్లో బాట్స్మన్ లాగ నేను రేఖ మీదనే నిలబడ్డాను. కాని హఠాత్తుగా ఎవరో అసలు మ్యాచ్నే ముగించారు, ఆట నియమాలను మార్చేశారు. సమాజంలోని సమస్త రంగాలనూ తమ అదుపులో ఉంచుకోగలమని ఇవాళ కొందరు భావిస్తున్నారు. పౌరులను గడ్డిపోచల్లా తీసేయగలమని లెక్కలేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రసార మాధ్యమాలనేవి మరణించాయి. రాజకీయ ప్రతిపక్షం పెనుగులాడుతున్నది. అదంతా నిజమే. కాని ఇటువంటి స్థితి శాశ్వతం కాదు. ఒకానొక రోజున ప్రజలు తమ విద్వేషాన్ని అధిగమిస్తారు. వారు ఒక కొత్త సమాజాన్ని నిర్మించడం గురించి ఆలోచిస్తారు. అప్పుడు వారు జర్నలిజం గురించి ఆలోచిస్తారు. నేను చదవడమూ, మాట్లాడడమూ, రాయడమూ ఎన్డీటీవీ దగ్గరే నేర్చుకున్నాను. మంచి దుస్తులు ధరించడం ఎట్లాగో, టై కట్టుకోవడం ఎట్లాగో అక్కడే నేర్చుకున్నాను. ఖాళీ సమయమే దొరకలేదు గనుక నాట్యం ఎలా చేయాలో మాత్రం నేర్చుకోలేకపోయాను. నా మహిళా సహోద్యోగులను నేను ప్రత్యేకంగా తలచుకోదలచుకున్నాను. వాళ్లే నాకు నిజాయితీగా ఉండడం, కష్టపడి పనిచేయడం, నీతిగా ఉండడం నేర్పారు. సామాజిక సమస్యల పట్ల నా అవగాహనలను వాళ్లు విశాలం చేశారు. ఎందరో స్త్రీల, బాలికల అనుభవాలు నా ప్రయాణంలో కలిసిపోయాయి. నా సహచరి, నా కూతుళ్లు, మా అమ్మ నాకు మద్దతు ఇచ్చారు. జర్నలిజంలో పురుషుల రాజ్యమే, పితృస్వామ్యమే నడుస్తున్నది. వారి దూకుడు ఇబ్బందికరంగా ఉండేది. అటువంటి దూకుడు సృజనాత్మకతనూ, ఆలోచననూ చంపేస్తుంది. అటువంటి దూకుడుకు పాల్పడకుండా నన్ను నా మహిళా సహోద్యోగులే కాపాడారు. ఈ జర్నలిజం క్షేత్రంలో ఇప్పుడిప్పుడే అడుగుపెడుతున్నట్టయితే మీకు నా సలహా ఏమంటే ఎల్లప్పుడూ మీ మహిళా సహోద్యోగులతో మన్ననగా ఉండండి. వాళ్ల సామర్థ్యాన్ని అంగీకరించండి, గౌరవించండి. వాళ్లను ప్రశంసించండి.నేను ప్రైమ్ టైమ్ యాంకర్గా ఉన్న రోజుల్లో నా జీవితమంతా ఆ కార్యక్రమానికే ముడిపడి ఉండేది. టీవీ వార్తలతో నేను ప్రేమలో పడ్డాను. బహుశా అందువల్లనే ఇవాళ నా గుండె పగులుతున్నది కాబోలు. ఎన్డీటీవీ ఎర్ర మైక్రోఫోన్ ఎల్లవేళలా నా స్మృతిలో నిలిచే ఉంటుంది. భారతదేశపు ప్రసారమాధ్యమాల స్థలం మారిపోయింది. జర్నలిస్టులుగా మారాలనే కోరికతో ఖర్చుపెట్టి చదువుకుంటున్న భారతీయ యువకులను తలచుకుంటే నా హృదయం ద్రవిస్తున్నది. ఎందుకంటే, వాళ్లు చివరికి భారత రాజ్యపు సేవకులుగా పనిచేయవలసి వస్తుంది. నీతిమంతులైన జర్నలిస్టులు పనిచేయడానికి ఏ ఒక్క సంస్థా మిగలలేదు.ఇవాళ జర్నలిస్టులుగా ఉన్నవారందరూ కూడా, ఊపిరిసలపని స్థితిలోనైనా ఉన్నారు, లేదా వృత్తినే వదిలేసి వెళ్లిపోయారు. జర్నలిజం అంటే నెల జీతం అందే ఒకానొక వృత్తే తప్ప మరేమీ కాదని నాకు ఎందరో చెప్పారు. జీతం మినహా జర్నలిజంలో ప్రోత్సాహకమైన ప్రేరణ ఏదీ లేదు. పవిత్రమైన జర్నలిస్ట పౌరప్రజానీకానికి బాధ్యత వహించాలి. కనుక నిర్భయంగా మాట్లాడండి. ఒత్తి పాదాలతో నడిచి మహాబలోపేతమైన బ్రిటిష్ పాలనను మట్టి కరిపించిన దేశపు పౌరులు మీరు. అనైతికమైన మాధ్యమాల వార్తాసందేశాల సంకెళ్లను మీరు తెంచుకోగలరు. పోరాడకపోతే మీకు తలెత్తి నడిచే అవకాశమే లేదు.


మీరు ఆ పోరాటం చేయకపోతే, ఒక స్వతంత్ర దేశపు పౌరులుగా ఉంటారేమో గాని, అమ్ముడు పోయిన మాధ్యమాల బానిసలుగా మిగిలిపోతారు. తస్మాత్ జాగ్రత్త. చట్టవ్యతిరేకమైనదంతా చట్టబద్ధమైనదిగా కనబడేలా చేసేందుకు చట్టాల పేరు మీద ప్రజల హక్కులు కొల్లగొట్టబడుతున్నాయి.ఈ క్షణాన, నా భవిష్యత్తు అనిశ్చితం. కచ్చితంగా ఉన్నదొకే ఒకటి, ఆశ.

# బిఆర్ఎస్ - కేసిఆర్

ఎన్ని విభేదాలున్నా తెలంగాణా నుండి ఒక జాతీయ పార్టీ ఎదగడం ఆహ్వానించదగిన పరిణామం. దేశ వ్యాప్తంగా రాజకీయ సామాజిక సాంస్కృతిక పారిశ్రామిక ఆర్థిక మీడియా రంగాల్లో తెలంగాణా వారికి కొన్ని అవకాశాలు పెరుగుతాయి. ఇంత కాలం రెడ్లు , కమ్మలు రామోజీరావు , ఎన్టీఆర్ చంద్రబాబు వై యస్ రాజశేఖర్ రెడ్డి జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పగలిగినా (అప్పులు అవినీతి వెలమలు స్థిరీకరణ పక్కకు పెట్టి చూస్తే) బి ఆర్ ఎస్ తో కేజ్రీవాల్ ఆప్ పార్టీ వలెనే దేశానికి కొంత మేలు జరిగే అవకాశం ఉంది. 70 వేల టియంసీ ల నదులనీరు వృధా పోతున్న అంశంపై గొంతెత్తి దేశాన్ని ఆకర్శించాడు కెసిఆర్. కెసిఆర్ మేధస్సుతో ప్రణాళికా రచనలో కొత్త వివాదాల్లో కొత్త నినాదాల్లో ( పీవీ నరసింహా రావు వలెనే) కెసిఆర్ ను మించిన వారు లేరు. అయితే ఇతరులు ఎదగడాన్ని ఓర్వలేని తనమే కెసిఆర్ ను పతనం చేస్తుంది. జాతీయ రాజకీయాల్లో అందరినీ దూరం చేసుకుంటుంది.

వెలమలు చిన్న రాజ్యాలు నిర్మించారేగానీ భూస్వాములు గా దొరలుగా అపకీర్తి
మూటగట్టుకున్న డి ఎన్ ఏ వారసులు. .. ! . వీరు ఎన్నడూ సామ్రాజ్యాలు, నిర్మించలేదు . సాధారణంగా వీరు సామంత రాజులు. అందువల్ల వారు తమ కోసం ఫెడరలిజం కోరుతారు. కానీ ఇతరుల పట్ల ఫెడరిలిజాన్ని భరించ లేరు... ఆచరించ లేరు.
డిఎన్ ఏ రీత్యా వెలమలు ఫ్యాక్షనిస్టులే ! విశాల సాహిత్య సామాజిక సాంస్కృతిక వైవిధ్యమైన రాజకీయ ఆర్థిక అంతర్జాతీయ పరిణామాల్లో ప్రయోజనాలే బీజేపీలా బీయస్పీలా యంఐయంలా ఫ్యాక్షనిజమే ఉంటుంది తప్ప జనతా పార్టీ, జనతా దళ్, సోషలిస్టు పార్టీలా సమగ్ర ఫెడరల్ నాయతత్వం సాధ్యం కాదు. కెసిఆర్ జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టిన తర్వాతే ఈటల రాజేందర్ మీద వేటు వేసాడు. ఎన్ని పైకి చెప్పినా అసూయా పరుడు, ఉన్నత విద్యకు వ్యతిరేకి. కులాలవారీగా చీల్చి బీసీలను బీసీ సామాజిక వర్గంగా ఒక్కటి కాకుండా చేయడం ఎలానో ఎనిమిదేండ్ల అనుభవం సంపాదించాడు కెసిఆర్. బీసీలు 54 శాతం ఉన్నా బీసీల పద్దు పేరిట.సగం బడ్జెట్ కాదు గదా పది శాతం కూడా కెటాయించడం , ఖర్చు పెట్టడం జరగలేదు. యూనివర్సిటీ లు కొత్త కోర్సులు లేక, ప్రొఫెసర్లు లేక , నియామకాలు లేక , మూలబడుతున్నాయి. చదువుకుంటే ఎదురు తిరుగుతారని, ఉద్యోగాలు అడుగుతారని విద్యావ్యవస్థనే నిర్వీర్యం చేశారు. ఇలాంటి కెసిఆర్ బీసీలకు , మహిళలకు విద్యారంగానికి ఏదో చేస్తాడనుకోవడం భ్రమ. ఈటలను ముఖ్యమంత్రిని చేసి జాతీయ రాజకీయాల్లో కి వెల్తే ఉత్తరాది తోపాటు దేశం కేసీఆర్ కు బ్రహ్మ రథం పట్టేది. తనకొడుకైనందుకు ఒక కుర్రవాడిని ముఖ్యమంత్రి చేయాలని ఆరాటం పడ్డాడు. కాన్సీరాం , బాల్ థాకరే , సోనియాగాంధీలా పదవులు లేకుండా రాజకీయాలు నడపడం కెసిఆర్ తో కాని పని. ఈ మాట 15 ఏళ్ల క్రితమే రాసాను.

కాలం కలిసి వేస్తే కేసీఆర్ సాధించే విజయాలు ఎన్నో! జగిత్యాల అంగడి బజారులో
అన్నా అన్నా అంటూ సంజీవరావుతో అంగడి గద్దె మీద ఆడుకున్న స్థాయినుంచి ఈ రాజకీయ సముద్రంలో అంచెలంచెలుగా ఎదిగి రావడం దానికదే గొప్ప విషయం. ఈ విషయంలోకులం విషయంలో తప్ప చాలా విషయాల్లో , ఎదుగుదలలో మోడీతో కెసిఆర్ కు అనేక పోలికలున్నాయి.అయితే కాలం కలిసి రాక మాయావతి లాలూ ప్రసాద్ లాగే అవినీతి కత్తి మెడ మీద వేలాడుతుంటే రాజకీయ వేషధారణ మిగిలి తనను తాను తన ఆస్తులను ప్రతిష్టను కాపాడుకోవడానికి పరిమితమయ్యే రాజకీయాలు చేయడం కెసిఆర్ కు అనివార్యం . తన పాపులారిటీ దారుణంగా లోయల్లో పడ్డప్పుడల్లా భారత రాజ్యాంగంపై అవాకులు చవాకులు పేలి అందరి దృష్టిని ఆకర్షించి చివరకు భారత రాజ్యాంగాన్ని ఉద్యోగ వ్యవస్థను అనేక వ్యవస్థలను తన స్వార్థానికి అనువుగా ఎట్లవడితే అట్లా వ్యాఖ్యానంతో మార్చే దుష్ట స్వభావం కూడా కెసిఆర్ వ్యక్తిత్వంలో భాగమే! తన అవసరాల కోసం బొంత పురుగుతోపాటు కాషాయ జెండాను కూడా ముద్దాడే స్వభావం కూడా కెసిఆర్ నైజమే! ఈ పరిమితిలో కూడా జాతీయ పార్టీ తెలంగాణా నుండి రావడాన్ని ఆహ్వానిస్తున్నాను. పివి నర్సింహారావు సంస్కరణలతో దేశాన్ని మలుపు తిప్పి దేశాన్ని ముందుకు నడిపించినట్టుకెసిఆర్ రాజకీయాల్లో అలాంటి పాత్ర నిర్వహించే అవకాశం కూడా రావచ్చు ఎవరు చెప్పగలరు క్షణ క్షణం మారే రాజకీయాల్లో? ముందుకు వచ్చేవారుండాలేగానీ జ్యోతిష్యం లాగే నేటి భారతీయ రాజకీయాల్లో ఏదైనా సంభవమే! లోక్ నాయక్ జయ ప్రకాశ్ నారాయణ్ వంటి విశాల జాతీయ దృష్టితో ముందుకు వచ్చే వారి అవసరం దేశానికి ఇపుడు ఎంతైనా ఉంది.



– బి ఎస్ రాములు
సామాజిక తత్వవేత్త

# టీమిండియాకు ఏమైంది....

గాయాల బెడద..... ప్రస్తుతం టీమిండియాను ఆట పరంగానే కాక వేధిస్తున్న మరో సమస్య గాయాలు. అవును జట్టులో చాలామంది ఆటగాళ్లు తరచుగా గాయపడుతున్నారు. ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలు పక్కన పెడితో ఈ గాయాలు జట్టు ఆటతీరును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. అలానే విజయావకాశాలను దెబ్బతీస్తున్నాయి. బంగ్లాదేశ్ తో జరిగిన రెండో వన్డేనే తీసుకుంటే ఈ ఒక్క మ్యాచులోనే ఇద్దరు కీలక ఆటగాళ్లు గాయపడ్డారు. కెప్టెన్ రోహిత్ శర్మకు ఎడమ చేతి వేలికి గాయమైతే... ఫాస్ట్ బౌలర్ దీపక్ చాహర్ వెన్ను గాయంతో బాధపడ్డాడు. బ్యాటింగ్ లో రోహిత్ ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. అలానే సీనియర్లు లేని ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో బాగా రాణిస్తున్న దీపక్ కూడా అంతే ముఖ్యం. అయితే ఆ మ్యాచులో వీరిరువురూ గాయపడ్డారు. ఈ మ్యాచులో చాహర్ 3 ఓవర్లలో కేవలం 12 పరుగులు మాత్రమే ఇచ్చాడు. కొత్త బంతితో ప్రభావవంతంగా కనిపించాడు. అయితే తర్వాత తను గాయంతో మైదానాన్ని వీడటంతో ఉన్న ఐదుగురు బౌలర్లతోనే బౌలింగ్ కోటా పూర్తి చేయాల్సి వచ్చింది. 69 పరుగులకు 6 వికెట్లు కోల్పోయిన బంగ్లా చివరకు 271 పరుగులు చేసింది. దీపక్ చాహర్ ఉండుంటే ఆ స్కోరు చేయగలిగేది కాదు అని చెప్పలేం కానీ.. కెప్టెన్ కు మరో బౌలింగ్ ఆప్షన్ ఉండుండేది. ఫాంలో ఉన్న చాహర్ బంగ్లా బ్యాటర్లను నిలువరించేవాడేమో. కానీ అలా జరగలేదు. ఇక భారీ లక్ష్య ఛేదనలో టీమిండియా తడబడింది. రోహిత్ గాయపడటంతో ఓపెనింగ్ కు వచ్చిన కోహ్లీ ఆకట్టుకోలేకపోయాడు. చివర్లో రోహిత్ ఆడినా అప్పటికే మ్యాచ్ చేజారిపోయింది. అయినా చేతివేలి గాయంతోనే రోహిత్ విజయం కోసం పోరాడాడు. ఒకవేళ రోహిత్ కు గాయం కాకుండా ఉండుంటే గెలుపు సాధ్యమయ్యేదేమో. కాబట్టి, బంగ్లాతో రెండో వన్డేలో భారత్ ఓటమిలో గాయాలకు పాత్ర ఉంది. టీమిండియాకు గాయాలు కొత్త కాదు. ప్రతి సిరీస్ లోనూ ఎవరో ఒకరు గాయపడుతూనే ఉన్నారు. పని భారం అని చెప్పి ఈ మధ్య కీలక ఆటగాళ్లకు విశ్రాంతినిస్తున్నారు. ఒక్కో సిరీస్ కు ఒక్కో జట్టును బరిలోకి దించుతున్నారు. అయినప్పటికీ ఆటగాళ్లు గాయాలపాలవుతూనే ఉన్నారు. ఆసియా కప్ నుంచి ఇది మరీ ఎక్కువగా కనపడుతోంది. భారత జట్టు ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ఆ టోర్నీలో గాయపడ్డాడు.



దాంతోపాటు టీ20 ప్రపంచకప్ నకు దూరమయ్యాడు. స్పిన్ ఆల్ రౌండర్ గా, బ్యాటర్ గా, చురుకైన ఫీల్డర్ గా జడేజా జట్టులో చాలా కీలకం. అలాగే టీమిండియా బౌలింగ్ లో ప్రధాన ఆటగాడు జస్ప్రీత్ బుమ్రా గాయంతోనే ఆసియా కప్, టీ20 ప్రపంచకప్ ఆడలేదు. బుమ్రా లేని మన బౌలింగ్ గాడి తప్పింది. ముఖ్యంగా డెత్ ఓవర్లలో బుమ్రా లేని లోటు స్పష్టంగా కనిపించింది. ఇక మరో ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ తరచుగా గాయపడుతూనే ఉంటాడు. ఇక వికెట్ కీపర్ రిషభ్ పంత్ ను అర్ధంతరంగా బంగ్లా సిరీస్ నుంచి తప్పించారు. అతనికి ఏమైంది అనేది ఇప్పటివరకు స్పష్టత లేదు. ఇప్పుడు రోహిత్, చాహర్, కుల్దీప్ సేన్ లు గాయపడ్డారు. మొన్నటివరకు కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, హర్షల్ పటేల్ గాయాలపాలై కోలుకుని వచ్చారు. ఇలా దాదాపు ఇండియా టీం మొత్తం గాయాలంతో సహవాసం చేస్తోంది. ప్రస్తుతం భారత క్రికెట్ లో ఫిట్ గా ఉంది ఎవరు అంటే విరాట్ కోహ్లీ అనే సమాధానం వస్తోంది. అవును అలుపెరగని క్రికెట్ ఆడుతున్నా.. 34 ఏళ్ల వయసులోనే అథ్లెట్లను తలపించే ఫిట్ నెస్ తో ఉంటాడు కోహ్లీ. బ్యాటింగ్ లో అయినా, ఫీల్డింగ్ లో అయినా చిరుతలా కదులుతాడు. సంవత్సరాల నుంచి కష్టపడి తన ఫిట్ నెస్ ను కాపాడుకుంటున్నాడు. విరాట్ కెప్టెన్ గా ఉన్నప్పుడు జట్టులో అత్యున్నత ఫిట్ నెస్ ప్రమాణాలు నెలకొల్పాడు. అయితే రోహిత్ కెప్టెన్ అయ్యాక అలా లేదు. ప్రస్తుత జట్టులో ఎవరూ అంత ఫిట్ గా ఉన్నట్లు కనిపించడంలేదు. పరుగులు ఆపడంలోనూ, క్యాచులు పట్టడంలోనూ మన జట్టు ప్రదర్శన ఎలా ఉందో చూస్తూనే ఉన్నాం. ప్రస్తుతం భారత జట్టులో ఫిట్ నెస్ ప్రమాణాలు మునుపటిలా లేవన్నది మాత్రం సుస్పష్టం. భారత జట్టులో ఎవరైనా ఆటగాడు గాయపడితే బెంగళూరు లోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్ సీఏ)కు వెళతారు. అక్కడ ఉండి కోలుకుంటాడు. తిరిగి ఫిట్ నెస్ సంపాదించుకుంటాడు. అయితే ఇప్పుడు ఎన్ సీఏ పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కారణం.... అక్కడకు వెళ్లి వచ్చినవారు కూడా మళ్లీ వెంటనే గాయాల బారిన పడడం. దీపక్ చాహర్ అక్కడకు వెళ్లి కోలుకుని వచ్చాడు. అయితే మళ్లీ బంగ్లాతో సిరీస్ లో గాయపడ్డాడు. అంతకుముందు బుమ్రా కూడా ఎన్ సీఏ నుంచి వచ్చాడు. అయితే మళ్లీ వెంటనే గాయపడ్డాడు. మరి ఎన్ సీఏ ఏం చేస్తున్నట్లు. ఒకసారి గాయపడి ఎన్ సీఏకు వెళ్తే మళ్లీ వారు ఫిట్ గా ఉన్నట్లు తేలిస్తేనే టీమిండియాకు ఆడతారు. అలాంటిది అక్కడ నుంచి వచ్చిన ఆటగాళ్లు వెంటనే గాయపడడం ప్రశ్నలకు తావిస్తోంది. అలాగే జట్టులో ఆటగాళ్ల ఫిట్ నెస్, డైట్ లాంటి వ్యవహారాలు చూసుకోవడం... ఫిజయోలు, మసాజర్లు, సపోర్ట్ స్టాఫ్ పని. మరి వారంతా పనిచేస్తున్నప్పటికీ జట్టులో మెరుగైన ఫిట్ నెస్ మాత్రం కనిపించడంలేదు. 'ఈ ఆటగాళ్లలో చాలామంది క్రికెటర్లలా కాకుండా ఫుట్ బాల్ క్రీడాకారులు, బాస్కెట్ బాల్ ఆటగాళ్లలా శిక్షణ పొందుతున్నారు. మాకు క్రికెట్-నిర్దిష్ట శిక్షణ అవసరం. అయితే భారత్ లో అది జరగడంలేదు. అయితే దీనికి నేను అథ్లెట్లను నిందించను.' అని భారత జట్టు మాజీ ట్రైనర్ రామ్ జీ శ్రీనివాసన్ చెప్పారు. ఆయన వ్యాఖ్యలను బట్టి జట్టులో ఏం జరుగుతోందో తెలుస్తోంది. మొత్తంగా చూసుకుంటే భారత జట్టు ప్రదర్శన మైదానంలోనే కాదు బయట బాగాలేదు. అసలు బీసీసీఐకు, టీం మేనేజ్ మెంటుకు మధ్య సఖ్యత లేనట్లు సమాచారం. కొన్నివారాల క్రితం చేతన్ శర్మను చీఫ్ సెలెక్టరుగా తొలగించారు. ఫాంలోని పంత్ కు అవకాశాల మీద అవకాశాలు ఇస్తున్నారు. ఇప్పుడసలు అతనికి ఏమైందో స్పష్టతలేదు. ఇదంతా టీం మేనేజ్ మెంట్, బీసీసీఐ మధ్య సఖ్యత లేదనడానికి నిదర్శనంగా కనిపిస్తోంది. ఏదేమైనా టీమిండియా ఆటతీరు నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఫార్మాట్లతో సంబంధం లేకుండా ఆట పడిపోతోంది. ఆసియా కప్, టీ20 ప్రపంచకప్, న్యూజిలాండ్ తో వన్డే సిరీస్, ఇప్పుడు బంగ్లాతో వన్డే సిరీస్ కోల్పోవడం అందుకు నిదర్శనం. ఇదిలాగే కొనసాగితే భారత్ మరో విండీస్ లా తయారవుతుందేమో అని క్రికెట్ అభిమానులు బాధపడుతున్నారు.

## గులాబీ నేతలు మౌనం ఎందుకో..?

అదిలాబాద్, డిసెంబర్ 10: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వంపైనా.. టీఆర్ఎస్ నేతలపైనా ఆయన తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. సంజయ్ ఎన్ని ఆరోపణలు చేసినా.. ఓ రేంజ్‌లో విమర్శలకు దిగుతున్నా.. జిల్లాలోని టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కిక్కురు మనడం లేదు. తిట్టింది తమను కాదని అనుకుంటున్నారో ఏమో.. పెదవి విప్పి కౌంటర్లు వేసే వాళ్లు లేరు. ఎమ్మెల్యేలు.. టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు.. సీనియర్లు అందరిదీ ఒకటే తీరు. టీఆర్ఎస్ వర్గాలకు ఏమైంది? బీజేపీకి విమర్శలను ఎందుకు ఖండించడం లేదో కేడర్‌కు అంతుచిక్కడం లేదట. మొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఒక్కరే కయ్‌మన్నారు. అధిష్ఠానం చీవాట్లు పెట్టిందో ఏమో.. తాజాగా రేఖానాయక్ కౌంటర్ వేశారు. హైదరాబాద్ నుంచి చెబితే గానీ.. సొంతంగా మాట్లాడలేరా అని గులాబీ శ్రేణులు ప్రశ్నలు సంధిస్తున్నాయట. మున్సిపల్ ఉద్యోగాల్లో డబ్బులు వసూళ్లు చేశారని.. చెరువులు కబ్జా పెట్టారని.. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు సంజయ్. ఆ సమయంలో హైదరాబాద్‌లో ఉన్న మంత్రి.. వెంటనే జిల్లాకు వచ్చి కౌంటర్ ఇచ్చారు. యాత్ర ప్రారంభమైన నాటి నుంచి సంజయ్ రాజకీయ విమర్శలు చేస్తున్నా.. మాట్లాడని నాయకుల నుంచి మొదటిసారి ఇచ్చిన జవాబు అదే. పైగా తనదాకా వస్తే కానీ.. మంత్రి కదలలేదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇంకోవైపు మంత్రి స్పందించిన తీరు.. అస్సలు తమకేమీ పట్టనట్టు ఉన్న ఎమ్మెల్యేలు? ముఖ్య నాయకుల వైఖరిపై రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఉమ్మడి జిల్లా నాయకుల మౌనంపై టీఆర్ఎస్ అధిష్ఠానం ఫోకస్ పెట్టిందట. ఎప్పటికప్పుడు ఆరా తీస్తోందట. అధినేతకు నివేదికలు కూడా వెళ్లినట్టు తెలుస్తోంది. అయితే సంజయ్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకుని ఎప్పటికిప్పుడు కౌంటర్ ఇస్తే బీజేపీ హైలైట్ అవుతుందనే అభిప్రాయంలో ఎమ్మెల్యేలు ఉన్నారట. అందుకే రియాక్ట్ కావడం లేదనే సంకేతాలు పంపుతున్నారట. అదే నిజమైతే తాజాగా ఎమ్మెల్యే రేఖానాయక్ ఎందుకు విరుచుకుపడ్డారు? అదే విధంగా ఇతర ఎమ్మెల్యేలు స్పందిస్తే సీన్ మరోలా ఉంటుంది కదా అని కేడర్ వాదిస్తోందట. మరి.. జిల్లా నేతల మౌనం వెనుక కథేంటో కాలమే చెప్పాలి.

## మళ్లీ తెరపైకి సమైక్యవాదం

హైదరాబాద్, డిసెంబర్ 10, : ఏ మాత్రం చాన్స్ ఉన్నా రెండు తెలుగు రాష్ట్రాలను కలపడానికి తాము ఓటు వేస్తామని" ఏపీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం జగన్ రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడటం లేదని చేసిన విమర్శలకు కౌంటర్‌గా ఈ వ్యాఖ్యలు చేశారు. అసలు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన ఉండవల్లి అరుణ్ కుమారే.. రాష్ట్రాలను కలపాలని తాను కోరడం లేదని చెప్పారు. కానీ సజ్జల మాత్రం ఉండవల్లి రాష్ట్ర విభజన తప్పు అని పిటిషన్ వేశారని.. తప్పు అని సుప్రీం చెబితే తాము స్వాగతిస్తామన్నారు. అంటే.. వ్యూహాత్మకంగానే సజ్జల ఈ వ్యాఖ్యలు చేశారు. సహజంగానే ఈ మాటలపై తెలంగాణ నుంచి ఎక్కువ రియాక్షన్ వచ్చింది. ఏపీలో మాత్రం వైఎస్ఆర్‌సీపీ మరో డ్రామాకు తెర లేపిందని ఇతర పార్టీలు విమర్శిస్తున్నాయి. రాష్ట్ర విభజన అనేది సున్నితమైన అంశం. రెండు రాష్ట్రాలు విడిపోయాయి. దాదాపుగా ఎనిమిదేళ్లు అవుతోంది. ఒకప్పుడు కలిసి ఉండేవని మర్చిపోయేంతగా రెండు రాష్ట్రాల మధ్య మార్పులు వస్తున్నాయి. అయితే ప్రజల జీవనంలో మాత్రం పెద్దగా మార్పులు లేవు. హైదరాబాద్ ఆధారపడిన ఆంధ్రులకు ఎలాంటి సమస్య తలెత్తలేదు. ఉపాధి కోసం ఎప్పట్లాగే పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు వస్తున్నారు. వారికెవరూ ఆటంకాలు పెట్టడం లేదు. ఎవరి రాష్ట్రంలో వారు పాలన చేసుకుంటున్నారు. కానీ హఠాత్తుగా సజ్జల రామకృష్ణారెడ్డి సమైక్యవాదాన్ని తెరపైకి తెచ్చారు. తన వ్యాఖ్యలతో రాజకీయం చేయాలనుకున్నారా.. లేకపోతే ఇంకేదైనా ఆశించారా అన్నదానిపై స్పష్టత లేదు. బీఆర్ఎస్‌గా మారిన టీఆర్ఎస్ నేతలకు.. కవచకుండలం లాంటిది తెలంగాణ సెంటిమెంట్. అందులో ఎలాంటి సందేహం లేదు. అందుకే తరచూ తమకు ప్రత్యర్థులుగా ఉన్న పార్టీల అంటే.. టీడీపీ లేదా బీజేపీ గెలిస్తే తెలంగాణ, ఏపీని మళ్లీ కలిపేస్తారంటూ ప్రకటనలు చేస్తూ ఉంటారు. విభజనపై మోదీ చేసిన వ్యాఖ్యలను పలుమార్లు ప్రస్తావించిన టీఆర్ఎస్ నేత హరీష్ రావు.. బీజేపీ గెలిస్తే మళ్లీ సమైక్య రాష్ట్రం వస్తుందని చాలా సార్లు హెచ్చరించారు. టీడీపీతో కలిసి కుట్ర చేస్తున్నారని కూడా అన్నారు. అయితే ఏపీ వైపు నుంచి ఎప్పుడూ మళ్లీ రెండు రాష్ట్రాలను కలపాలనే వాదన తీసుకు రాలేదు. ఇప్పుడు అధికార పార్టీకి చెందిన కీలక నేతనే సమైక్య రాష్ట్రం గురించి మాట్లాడారు. దీంతో బీఆర్ఎస్‌కు మరోసారి సెంటిమెంట్ రాజకీయాలు చేసుకునే అవకాశం .. ఉద్దేశపూర్వకంగా వైఎస్ఆర్‌సీపీ కల్పించిందన్న అభిప్రాయం ఎక్కువ మందిలో కలుగుతోంది. సజ్జల రామకృష్ణారెడ్డి.. మళ్లీ రెండు తెలుగు రాష్ట్రాలను కలపడంపై ప్రకటన చేసిన కాసేపటికే తెలంగాణ నుంచి ఘాటైన రియాక్షన్ వచ్చింది. కాంగ్రెస్ నుంచి భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వీహెచ్ లాంటి వాళ్లు.. కుట్ర పూరితంగానే సెంటిమెంట్ రాజేసేందుకు ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ వ్యూహంలో భాగంగానే సజ్జల రామకృష్ణారెడ్డి ఈ ప్రకటన చేశారని టీఆర్ఎస్ విమర్శలు గుప్పించింది. సమైక్య రాష్ట్ర కుట్రలను ఎదుర్కొంటామని ప్రకటించింది. ఇక జగన్ సోదరి షర్మిల కూడా.. తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీయవద్దని హెచ్చరించింది. తెలంగాణలోని అన్ని పార్టీలు సజ్జల ప్రకటనను ఖండించాయి. వైఎస్ఆర్‌సీపీ ఇటీవలి కాలంలో భిన్నమైన రాజకీయ ఫార్ములాలను ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో సమైక్య వాదాన్ని తెరపైకి తెచ్చిందని.. అటు టీఆర్ఎస్, ఇటు వైఎస్ఆర్‌సీపీలకు ఉపయోగపడేలా ప్రజల్లో సమైక్య భావోద్వేగాన్నిరెచ్చగొడితే ఎన్నికల్లో తిరుగుండదన్న వ్యూహాన్ని అమలు చేస్తున్నాయని ఏపీ రాజకీయ పార్టీలు నమ్ముతున్నాయి. ఏపీ బీజేపీ ఇదే విషయాన్ని ప్రకటించింది. తెలుగుదేశం పార్టీ మాత్రం ఇంత వరకూ సజ్జల ప్రకటనపై పెద్దగా స్పందించలేదు.

సజ్జలపై ప్రభుత్వంలో సలహాదారు పదవి మాత్రమే ఉంది.. అందుకే ఆయన ప్రకటలకు ..టీడీపీ ఎప్పుడూ పెద్దగా స్పందించదు. కానీ అంతర్గత చర్చల్లో మాత్రం... ఏదీ వర్కవుట్ కాకపోతూండటంతో ఇప్పుడు సమైక్యవాదం ఎత్తుకున్నారని భావిస్తున్నారు. మొత్తంగా వైఎస్ఆర్‌సీపీ వినిపిస్తున్న సమైక్య వాదం.. ఒక్క రోజుతో తేలిపోయేది కాదని.. రాజకీయంగా.. చర్చనీయాంశం చేసి.. ఎన్నికల అజెండాల్లో ఒకటిగా మార్చినా ఆశ్చర్యపోనవసరం లేదన్న వాదన వినిపిస్తోంది. అయితే జరిగేది రాజకీయమే కానీ రెండు రాష్ట్రాలను కలపడం అన్నది కలలో కూడా జరగని నిపుణులు తేల్చి చెబుతున్నారు.

## బీఎస్ఎన్ఎల్‌లో 5జీసేవలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 10 : బీఎస్ఎన్ఎల్ 4జీ టెక్నాలజీని 5-7 నెలల్లో 5జీకి అప్‌గ్రేడ్ చేస్తామని టెలికాం, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశ వ్యాప్తంగా కంపెనీకి 1.35 లక్షల టెలికాం టవర్లు ఉన్నాయన్నారు. ప్రైవేట్లో ఎవరికీ ఇన్ని లేవన్నారు. టెలికాం సాంకేతిక అభివృద్ధి కోసం ఏడాదికి రూ.500 కోట్ల నిధిని ఏర్పాటు చేశామన్నారు. విడతల వారీగా దానిని రూ.4000 కోట్లకు పెంచుతామని స్పష్టం చేశారు. సీఐఐ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొటక్ బ్యాంక్ సీఈవో ఉదయ్ కొటక్ బీఎస్ఎన్ఎల్‌పై అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్‌కు బలమైన ఉనికి ఉందని వైష్ణవ్ అన్నారు. దేశవ్యాప్తంగా 1,35,000 టవర్లు ఉన్నాయన్నారు. మరెవ్వరికీ ఇంత కవరేజీ లేదని స్పష్టం చేశారు. 'టెలికాం టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నాం. ఐదు నుంచి ఏడు నెలల్లో 4జీ టెక్నాలజీని 5జీకి మారుస్తాం. మొత్తం 1.35 లక్షల టవర్ల పరిధిలో 5జీ సేవలు మొదలవుతాయి' అని ఆయన పేర్కొన్నారు. ట్రయల్స్ నిర్వహణకు పరికరాలు అందించాలని టీసీఎస్‌ను అడిగిందన్నారు. 5జీ అప్‌గ్రేడేషన్ జరగ్గానే మిగతా ఇద్దరు పోటీదారులతో కలిసి మూడో బిగ్ ప్లేయర్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇండియన్ రైల్వే, డిఫెన్స్‌లో మాదిరిగానే టెలికాంలో అంకుర సంస్థలను ప్రోత్సహిస్తామని వెల్లడించారు. 'టెలికాంలోనూ మేమిదే మోడల్‌ను అనుసరిస్తాం. రూ.500 కోట్లతో టెలికాం అభివృద్ధి ఫండ్‌ను ఆరంభించాం. క్రమంగా దానిని ఏడాదికి రూ.3000-4000 కోట్లకు పెంచుతాం. మొత్తం ఇండస్ట్రీకి ఈ నిధి అందుబాటులో ఉంటుంది. ఇలాంటి మోడల్‌తోనే రైల్వేలో 800 స్టార్టప్‌లు మొదలయ్యాయి. డిఫెన్స్‌లో 2000 స్టార్టప్‌లు భాగస్వాములు అయ్యాయి. సరికొత్త ఆవిష్కరణలు చేపట్టాయి' అని ఆయన వెల్లడించారు. వందే భారత్ బోగీలను ఇండియన్ రైల్వే ఒక మిల్లీ మీటర్ మార్జిన్‌తో రూపొందించాయని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఎక్స్‌పోర్ట్ క్వాలిటీతో వీటిని తయారు చేశారన్నారు. 18 దేశాల్లోని వార్తా మాధ్యమాలు వీటి గురించి ప్రచురించాయని తెలిపారు. 'ఒక మిల్లీ మీటర్ కన్నా తక్కువ మార్జిన్‌తో బోగీలు తయారు చేయాలన్న సవాల్ స్వీకరించాం. వీటిని 3తో చేసుకుంటే కచ్చితంగా జర్మనీకి ఎగుమతి చేసుండేవాళ్లం. వచ్చే ఏడాది ఇదే సమయానికి కనీసం 75-80 వందేభారత్ రైల్లు నడుస్తుంటాయి. అవి 2-3 ఏళ్లు తిరిగితే ప్రపంచ మార్కెట్ భారత్ పరం అవుతుంది. వందే భారత్ రైల్లు ఎక్కువ శబ్దం చేయకుండా, కనీసం షేక్ అవ్వకుండా 180 కిలో మీటర్ల వేగంతో నడుస్తున్నాయి' అని ఆయన పేర్కొన్నారు.

## కబడ్డీలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన గొడ్ల నరేంద్ర..



తల్లాడ, డిసెంబర్ 10 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల వెంకటరత్నం, సలోమి దంపతుల కుమారుడు గొడ్ల నరేంద్ర జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. నరేంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల భద్రాచలంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 8వ తేదీన కొత్తగూడెంలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచాడు. దీంతో విద్యార్థిని సెలక్టర్లు జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థి నరేంద్రను శనివారం ఆ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ వాల్ ఆస్కర్, పిఈటి రాంబాబు, కళాశాల కోఆర్డినేటర్ రాంబాబు అభినందించి మేమేంటోను అందించారు. జాతీయస్థాయి పోటీలకు తమ విద్యార్థి ఎంపిక కావడం పట్ల వారు ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా తమ గ్రామానికి చెందిన విద్యార్థి జాతీయ పోటీలకు ఎంపిక కావటం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థుల మేధోసంపత్తికి మార్గదర్శనం చేయాలి: వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 10 డిసెంబర్ ప్రజా పాలన : విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని గుర్తించి భావిభారత సైంటిస్టులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ నిఖిల తెలిపారు. వికారాబాద్ కొత్తగడిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో 50వ జిల్లా స్థాయి సైన్స్ , గణితము, పర్యావరణ ప్రదర్శనతో పాటు రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శిని ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గత మూడు రోజులుగా వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు 220 ప్రదర్శన నిర్వహించగా 79 ప్రదర్శనలు ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక ప్రక్రియను ఎనిమిది మంది జడ్జిలతో చేపట్టడం జరిగింది. జిల్లా నుండి ఐదుగురు బాలికలు రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనలో పాల్గొనేందుకు ఎంపిక కావడం జరిగింది. వీరికి జిల్లా కలెక్టర్ మెమొంటో లు, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. అదేవిధంగా వివిధ రంగాల్లో ప్రదర్శనలో ఎంపికైన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులు ( మెంటర్స్ ) సూచించిన ప్రదర్శనలు కాకుండా విద్యార్థుల అభిప్రాయాలను కూడా తెలుసుకొని వారి అభిప్రాయాల మేరకు ప్రదర్శనలు నిర్వహించేందుకు ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందరితో కలిసిపోయి ఉండడంవల్ల స్నేహ సంబంధాలు పెంచుకోవడమే కాకుండా, కొత్త కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. ప్రదర్శనలో ఎంపిక కాని వారు అధైర్య పడకుండా కసితో, మంచి ఆలోచనలతో ఎక్కువగా నేర్చుకునే అవకాశం ఉంటుందని, భవిష్యత్తులో తమకు మంచి విజయవకాశాలు వస్తాయని అందిపుచ్చుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించేందుకు విద్యార్థినిలు ఎంపిక కావడం ఎంతో సంతోషమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, జిల్లా సైన్స్ అధికారి స్థావర విశ్వేశ్వర్, డి ఆర్ డి ఓ సైంటిస్ట్ మారుతి సాయిరాం, పర్యావరణవేత్త , సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ముత్తారెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణాదేవి, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి పంపిన ఎమ్మెల్యే



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ10 ప్రజాపాలన ప్రతినిధి: సంఘీ నగర్ రోడ్డులో ప్రమాదానికి గురై రక్తమోడుతున్న నగరానికి చెందిన విద్యార్థులను ఆ దారి గుండా వెళుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చూసి, వెంటనే తన వాహనం ఆపి వారి దగ్గరకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాద బాధితులకు మంచినీరు అందజేసి పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో వెంటనే వారిని ఆసుపత్రికి తరలించేవిధంగా స్థానిక సి.ఐ స్వామి ని ఆదేశించారు.

## కబ్జాలో వున్నా పేద రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి



చేవెళ్ల డిసెంబర్ 9 (ప్రజాపాలన):చేవెళ్ల మండల కేంద్రంలోనిదుద్దాగు గ్రామంలో పేద దళిత రైతులు కబ్జాలో ఉన్న భూములను పరిశీలించి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు జంగారెడ్డి సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్లు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దుద్దావు గ్రామంలో గత నాలుగు తరాలుగా రైతులు భూములు దున్నుకుంటున్నారని వారిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు బెదిరింపులకు గురి చేస్తూ మోసపూరితమైన మాటలతో ఆ భూములను కాజేయాలని చూస్తున్నారని అన్నారు 12 సంవత్సరాలు కబ్జాలో ఉంటే రెవెన్యూ చట్టాల ప్రకారం ఆ భూమి వారికి పట్టా చేయాలని చట్టంలో ఉన్న గత ప్రభుత్వాలు వారిని పట్టించుకోలేదని పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదని అన్నారు. అదేవిధంగా ఈ విషయంపై కేంద్ర ఎస్సీ ఎస్టీ కమిషన్కు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేస్తామని అన్నారు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గ్రామ రైతులను మోసం చేయొద్దని అన్నారు ఎన్ని రోజులైనా రైతులు సిపిఎం పార్టీ అండతో కబ్జాలో ఉండి సాగు చేసుకుంటారని ఎవరు వచ్చి వారిని భూమి కబ్జా నుండి వెళ్ళగొడతారో చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చేవెళ్ల డివిజన్ ఇంచార్జ్ అల్లి దేవేందర్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అరుణ్ కుమార్ శ్రీనివాస్ దుద్దాగు గ్రామ సర్పంచ్ సురేందర్ గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి సమక్షంలో పిట్టల నరేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



మేడిపల్లి డిసెంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ కు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక యువకులు150 మంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమపథకాలకు ఆకర్షితులై మేము సైతం బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో బాగస్వాములు అవుతామని శనివారంఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి సమక్షంలో ఆయన కార్యాలయంలో బిజెపి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారపు ఉపేందర్,సింగారపుగిరి, పాలమాకుల సురేష్,పల్నాటి డేవిడ్,యండి తాహెర్,చుక్క హరిబాబు,అరుణ్ ముదిరాజ్, శంకర్ చారీ,పరుశరాములు,బిఎం కిరణ్,లోకనాథం,షేక్ జాకిర్,యండి రహీమ్,కందుల శ్రీధర్,పానుగంటి నాగరాజు,నవీన్,ఎల్లస్వామి, మనోజ్, యాదగిరి,ఎల్లేష్,చందు,సాయికుమార్,సుధాకర్, మనోజ్,అశోక్, నాగరాజు, నవీన్,భరత్, నాయిబ్రాహ్మణ సంగం అధ్యక్షులుకొత్తపల్లి లింగం,శివ, ఓం ప్రకాష్,శ్రీ ప్రకాష్ లు మరియు వారి వారి మిత్రబృందాలతో నూట యాభై మందికి పైగా ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు పల్లెనర్సింగరావు,బిఆర్ఎస్ నాయకులు ఈరెల్లి రవీందర్ రెడ్డి,కొంపల్లి రవీందర్ ముదిరాజ్,డివిజన్ తెరాస మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్,పార్నంది నర్సింగరావు,కొంపల్లి రాజకుమార్,సకినాల ప్రసాద్ నేత,పొన్నెబోయిన సుధాకర్,శనిగరం తిరుమలేష్,వేముల పరమేష్,మారపాక సాయిలు,పల్నాటి కృష్ణయ్య,కొంగరి రాంచందర్,జిక్కి నర్సింహా,పొడిశెట్టి కృష్ణ,ఆటోయూనియన్ నాయకులు సతీష్,మేకల జీవన్,వడ్డేపల్లి వెంకటేష్,పొట్ట వినోద్,నవీన్ రెడ్డి,పోటోలు రాజు,మహిళా నాయకులు స్వప్న,విజయ,రేణుక,యువజన విభాగం అధ్యక్షులు సీత రాజు యాదవ్ విద్యార్థివిభాగం అధ్యక్షులు యాసరేని నరేష్ ప్రజాపతి,దాచేపల్లి శివ, పాల్గొన్నారు.

## ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి: ప్రముఖ న్యాయవాది నాగేశ్వరరావు..



వైరా, డిసెంబర్ 10 (ప్రజాపాలన న్యూస్): తుఫాన్ కారణంగా వైరా మార్కెట్ యార్డులో ఆరబోసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ప్రముఖ న్యాయవాది, స్థానిక రైతు దూదిపాళ్ళ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో వర్షాలు వస్తే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అసలే రైతులు గత రబీ సీజన్ కూడా వేయకుండా నష్టపోయారని, ఈసారి సకాలంలో కొనుగోలు చేయాలని కోరారు. మార్కెట్ యార్డులో అధిక మొత్తంలో రైతులు ధాన్యాన్ని ఆరబోశారని, వెంటనే రైతులందరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు.

## పోడు భూముల హక్కుదారుల ఎంపిక ప్రక్రియ: వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 10 డిసెంబర్ ప్రజా పాలన : పోడు భూముల లబ్ధిదారులకు హక్కు పత్రాలు జారీ చేసేందుకు సబ్ డివిజనల్ లెవెల్ కమిటీలు అర్హుల వివరాలను మూడు రోజులలో అందజేస్తే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సబ్ డివిజనల్ లెవెల్ కమిటీ సభ్యులతో ఆర్ఎఫ్ఆర్–2005 చట్టం ప్రకారం అర్హులైన వారికి పోడు భూముల కేటాయింపు కోసం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిఖిల అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్డిఓ ల అధ్యక్షతన నిర్వహిస్తున్న సబ్ డివిజనల్ లెవెల్ కమిటీలు సిఫారసు చేసిన లిస్టును సమావేశంలో జడ్పిటిసి లకు అందజేయడం జరిగినది. ఇట్టి లిస్టు ప్రకారం అర్హులైన వారిని గుర్తించి వారి వివరాల జాబితాను మూడు రోజుల లోపు జిల్లాస్థాయి కమిటీకి అందజేస్తే, తిరిగి జిల్లా స్థాయి కమిటీని కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్ఓయఫ్ఆర్ – 2005 చట్టం ప్రకారము డిసెంబర్, 2005 అంటే ముందు పోడు భూములలో సేద్యం చేసుకుంటూ ఉన్న వారు మాత్రమే హక్కు పత్రాలు పొందేందుకు అర్హులని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని జడ్పిటిసిలు జిల్లా కలెక్టర్ను కోరగా, కలెక్టర్ స్పందిస్తూ ఆర్ఓయఫ్ఆర్ చట్ట ప్రకారమే అర్హులను ఎంపిక చేసి పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కమిటీల ద్వారా లబ్ధిదారులకు ఎవరికైనా అన్యాయం జరిగినట్లయితే అట్టివారు 60 రోజుల లోపల సబ్ డివిజన్ లెవెల్ కమిటీ, డిస్టిక్ లెవెల్ కమిటీలకు ఆపిల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్.ఓ. యఫ్. ఆర్. చట్టంపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లారెవెన్యూ అధికారి అశోక్ కుమార్, వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారి, జిల్లా అటవీ శాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, కమిటీ సభ్యులు ధారూర్, కుల్కచర్ల, పెద్దముల్, బషీరాబాద్, బోమ్రాస్పేట్ జెడ్పిటిసిలు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార యాత్ర



శంకరపట్నం డిసెంబర్ 10 ప్రజాపాలన రిపోర్టర్: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా శంకరపట్నం మండలంలోని తాడిగల్ కరీంపేట కేశవపట్నం మక్త ముత్తారం కన్నాపూర్ కాచాపూర్ మొలంగూర్ గ్రామాల మీదుగా డిసెంబర్ 16వ తేదీన ఈ యాత్ర జరగనుందని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జక్కని సంజయ్ కుమార్ శనివారం జరిగిన ఓ సమావేశంలో తెలియజేశారు. ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో బహుజనులు రాజ్యాధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహుజన దళిత మైనార్టీ గిరిజన వర్గాల వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని ఆయన విమర్శించారు .


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - మేడిపల్లి | - 9346970159 |
| వెంకటస్వామి | - మంచిర్యాల | - 9515048103 |
| ఎం. గైబులు | - వికారాబాద్ | - 9704570475 |
| టి.రాంబాబు | - శేర్లింగంపల్లి | - 6301925113 |
| సత్య కిషోర్ | - అమీర్‌పేట | - 6309723472 |
| బోడ మనోహర్ నంద | - కరీంనగర్ | - 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - ఖమ్మం | - 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - మధిర | - 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - పాలేరు | - 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - మధిర రూరల్ | - 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - ఎర్రుపాలెం మండలం | - 8501020885 |
| బుక్య.శ్రీను | - బోనకల్ | - 8688810293 |
| సి.మల్లేష్ | - ఇబ్రహీపట్నం | - 9618028334 |
| దుంపాల రాజేష్ | - మేడ్చల్ | - 9000178307 |
| వై.నర్సింహులు | - తాండూరు | - 7207677049 |
| టి.సురేష్ చారీ | - ఆసిఫాబాద్ | - 9000983108 |
| డి.భాస్కర్ | - బెల్లంపల్లి | - 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - జన్నారం రూరల్ | - 9493314399 |
| గొట్టె సురేందర్ | - మంచిర్యాల టౌన్ | - 9248528680 |
| గొడ్లబాబూరావు | - తల్లాడ | - 9848236015 |
| ఎల్.వెంకట్ | - మందమర్రి | - 8106891666 |
| మహమ్మద్ హఫీజుద్దీన్ | - కేతనపల్లి | - 9701844456 |
| సాయిబాబు | - భద్రాద్రి కొత్తగూడెం | - 9603149645 |
| ఎన్.బందయ్య | - చేవెళ్ల | - 9959032940 |
| నరేందర్ | - చేవెళ్ల | - 9490148304 |
| ఎం.పరమేష్ | - శంకరపల్లి | - 7989723793 |
| ఊదిరి మహేష్ | - చౌటుప్పల్ | - 9550941419 |
| జి.అర్జున్ | - శంకరపట్నం | - 7386777544 |
| ఎం.యాదయ్య | - చేవేళ్ల నియోజకవర్గం | - 8328236516 |
| ఎం.మురళీ | - షాబాద్ | - 9989770468 |

## ఆమ్ ఆద్మీ పార్టీ అన్ని మండల కమిటీలు ఏర్పాటు: పసుమర్తి శ్రీను..



పాలేరు డిసెంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధిపాలేరు నియోజకవర్గం లో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతం కోసం అన్ని మండలం నుండి మండల కమిటీ లు, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, మహిళా విభాగం, యువ విభాగం, అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో పార్టీ పదవులు నియమించుటకు పాలేరు నియోజకవర్గం పార్టీ ఇంచార్జి పసుమర్తి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేసారు. వచ్చే ప్రతి ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పంచాయతీ, వార్డులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, అన్ని విభాగల్లో పోటీకి సిద్ధం అవుతుంది అని ప్రజలు మార్పు కోరుకుంటాన్నారు. నిజాయితీ గా ప్రజా సేవ, చేయదలిచిన వారు పార్టీ లొకి ఆహ్వానం పలుకుతున్నట్టు పసుమర్తి శ్రీనివాస్ తెలిపారు. త్వరలో పార్టీ నియోజకవర్గం విస్తృత సమావేశం నేలకొండపల్లి లో జరగనుంది. పార్టీ కార్యాలయం ప్రారంభంఅని అదే రోజు నియామకాలు ప్రకటన ఉంటుంది అని పసుమర్తి శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు.

## కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడికి వైద్యం అందించి ఆర్థిక సహాయం అందజేసిన కార్పొరేటర్ సుభాష్ నాయక్



మేడిపల్లి, డిసెంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కాకతీయనగర్ కాలనీలో నివసించే సంతోష్ కుమారుడు సిద్దు వీధి కుక్కల దాడిలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్ వెంటనే మేడిపల్లిలోని శ్రీసాయి హాస్పిటల్ డాక్టర్స్ తో మాట్లాడి కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడికి వైద్యం చేయించారు. అనంతరం కార్పొరేటర్ ఘట్కేసర్ ప్రభుత్వ డాక్టర్స్ తో మాట్లాడి బాలుని అక్కడికి పంపించారు. బాలుని కుటుంబ ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న కార్పొరేటర్ సుభాష్ నాయక్ వారికి రూ 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ఘనంగా బైబిల్ క్విజ్ పోటీ పరీక్షలు



జన్నారం, నవంబర్ 10, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం క్రిస్మస్ పండుగ సందర్భంగా శనివారం గాంధీనగర్ లో ఎల్ –బెతేల్ అగాపే ప్రార్థన మందిరంలో నిర్వహించిన బైబిల్ క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పొనకల్ సర్పంచ్ జక్కు భూమేష్, జన్నారం ఎంపీటీసీ మహ్మద్ రియజోద్దీన్ పాల్గొని వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకి ఇలాంటి పోటీ పరీక్షల ద్వారా జ్ఞానం పెరుగుతుందని వారు అన్నారు. పరీక్షలో పాల్గొని ఉత్తిర్ణులైయిన వారికి మొదటి రూ. రెండువేల రెండవ బహుమతి రూ. ఒక వెయ్యి మూడవ బహుమతి రూ. ఐదు వందల ఈ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ సకారం, చర్చ్ సభ్యులు మంద రాజేష్, రాజేందర్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో సూపర్ ఫ్రెండ్స్

ఖమ్మం, డిసెంబర్ 10 :స్నేహమంటే ఇదేరా అని నిరూపించుకున్నారు ఆ పాత మిత్రులు. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న క్లాస్‌మెట్స్ అంతా.. తమ మధ్య లేని ఓ స్నేహితుడి కుమార్తె వివాహాన్ని బాధ్యతగా జరిపించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంమండలం బీరోలుజడ్పీహెచ్ హై స్కూల్ లో 1992 –93 టెన్త్ క్లాస్ బ్యాచ్‌కి చెందిన నాటి విద్యార్థులంతా తమ స్నేహం బంధుత్వం, రక్తసంబంధం కంటే గొప్పదని నిరూపించారు. తమతో చదువుకొని ఆడి పాడిన స్నేహితుడు ఇప్పుడు లేడు. తమకు సాయం చేయమని అడిగింది లేదు. అసలు ఇలాంటి స్నేహితులు ఉన్నారని కుటుంబ సభ్యులకు కూడా తెలియని పరిస్థితి. అయినా సరే తమ మధ్య లేని తమ స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకోవడానికి పెద్ద మనసుతో ముందుకు వచ్చారు ఆ స్నేహితులంతా. తమకు తోచిన విధంగా తలవచేసి ఆ కుటుంబాల్లో పెద్ద కుమార్తె వివాహాన్ని ఘనంగా జరిపించారు. తమ క్లాస్మేట్ అయిన కందుకూరి భిక్షమాచారి, ఆయన భార్య నాగమణి పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడే ఇద్దరు చనిపోయారు. నాయనమ్మ తాతయ్య అన్నీ తామై వాళ్లను పెంచి పెద్ద చేశారు. అమ్మాయిలిద్దరూ గ్రాడ్యుయేషన్ పూర్తయింది. కొంత కాలం క్రితం మనవడు కూడా చనిపోయాడు. దీంతో ఆ కుటుంబంలో మిగిలింది ఇద్దరు వృద్ధులు పెళ్లి వయసుకు వచ్చిన ఇద్దరు అమ్మాయిలు. విషయం తెలుసుకున్నభిక్షమాచారి టెన్త్ క్లాస్‌మెటేస్ అందరూ మాట్లాడుకొని తమ స్నేహితుని కుటుంబానికి హెల్ప్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే భిక్షమాచారి పెద్ద కుమార్తె మహేశ్వరికి మంచి సంబంధం ఓకే చేసి అందరూ కలిసి తలా కొంత డబ్బును కానుక, పెళ్లి కట్నం కోసం కలెక్ట్ చేసి కుటుంబానికి అందజేశారు. కూతురు పెళ్లి చూడకుండానే చనిపోయిన స్నేహితుడి కుమార్తె వివాహానికి తలో చేయి వేసి పెళ్లి బాధ్యతను సైతం నెరవేర్చారు. బంధువుల్లా వచ్చి వెళ్లకుండా తన పెళ్లిలో అన్ని తమ వ్యవహరించి అన్ని సక్రమంగా నెరవేర్చిన తన తండ్రి స్నేహితులకు ఆమె మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపింది.

## ఇండ్ల స్థలాలు ఉన్న అర్హులైన పేదవారందరికీ డబల్ బెడ్ రూమ్ కోసం 5లక్షలు మంజూరు చేయాలి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 10ప్రజాపాలన ప్రతినిధి: ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ కోసం ఈ నెలలో జనరల్ బాడీ ల ద్వారా దరఖాస్తు ఆహ్వానిస్తామని కలెక్టర్ గారు ప్రకటించడం జరిగింది ఇందులో రాజకీయ జోక్యం లేకుండా అధికారులు వ్యహరించాలి. యాచారం మండలం లోని ఇండ్లు లేక ఒకే ఇంటిలో చిన్న చిన్న గదులు ఏర్పాటు చేసుకొని వేల ది మంది ఇబ్బందులతో జీవితం గడుపుతున్నారు. అదేవిధంగా ఇండ్ల స్థలాలు లేక కొనుక్కునే స్తోమత లేక వందలాది మంది పేదలు కొంత మంది కిరాయిండ్లలో జీవితం గడుపుతున్నారు. యాచారం మాల్ కేంద్రాలల్లో పొట్టకూ టికోసం వచ్చి కొన్ని సంవత్సరాల నుంచి ఇక్కడే కిరాయి ఇండ్లల్లో వుంటూ అనేక ఇబ్బందులతో జీవితం గడుపుతున్నారు కావునా వారందరికీ క్రింద పేర్కొన్న గ్రామాలల్లో స్థలాలు ఇచ్చి లి2006 – 07సంవత్సరంలో ఇండ్ల స్థలాల పోరాటం జరిగింది యాచారంలో సర్వే కూడా మండల ఆఫీస్ పక్కన 2 రెండు ఎకరాల స్థలం వుంది. చౌదర్ పల్లి గ్రామంలో 77 సర్వే నెంబర్ మూడు ఎకరాల స్థలం. చింతుల్ల గ్రామంలో 327 సర్వేనెంబర్ 5 ఎకరాల స్థలం. నంది వనపర్తి 2 సర్వే నెంబలో 2 ఎకరాలు. సింగారం 2 ఎకరాలు. చింతపట్ల సర్వేనెంబర్ 715 2.15గుంటలు. నానక్ నగర్ లో 3 ఎకరాలు. గుడిసెలు వేసినాము సందర్భంగా సర్టిఫికెట్లు తయారుచేసినారు అప్పుడు గ్రామానికి చొప్పున మంత్రి సబితా రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. మాల్ కేంద్రంలో గుట్ట ప్రభుత్వం భూమి కబ్జా గురైతుంది కావున ఇళ్లస్థలాలేని వారికి ఈ స్థలంలో వారందరికీ ఈ ఇళ్ల స్థలాలు కేటాయించలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం,

## గ్రామస్థాయి వార్డ్ బూత్ ఇన్చార్జిలో నియమించిన రాజారాం రెడ్డి



జన్నారం, డిసెంబర్ 10, ప్రజాపాలన: ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కామన్ పల్లి గ్రామ స్థాయి వార్డ్ బూత్ ఇంచార్జిలను నియమించడం జరిగిందని మండల అధ్యక్షుడు రాజారామ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై బండి సంజయ్ అనిచిత వ్యాఖ్యలు చేయడం కథలను జన్నారం మండల ఆయన తెలిపారు. విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపి పార్టీకి అభివృద్ధి చేస్తున్న టిఆర్ఎస్ పార్టీని విమర్శించే హక్కు లేదన్నారు. కెసిఆర్ కు బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుతారి వినయ్, జన్నారం మండల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, జన్నారం మండల్ కో ఆప్షన్ మెంబర్ మున్వర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్, టిఆర్ఎస్ పార్టీ యూత్ మండల్ అధ్యక్షుడు పేరం శ్రీనివాస్, కామన్ పల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తేజావత్ భరత్ నాయక్, ఉప సర్పంచ్ జునుగురు శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ ప్రజప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్స్, పాల్గొన్నారు.

## షర్మిల పాదయాత్రకు అనుమతించాలి



వైయస్సార్ టిపి షర్మిలను వేధించడం మానుకోవాలి పాదయాత్రను అనుమతించాలని శనివారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు కోడూరు చంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు వైఎస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిల మహాప్రస్థానం పాదయాత్ర చేస్తుంటే అడ్డుకొని సీఎం కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. షర్మిల పాదయాత్రకు హైకోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ వరంగల్ పోలీసులు నిరాకరించడం వెనుక కేసీఆర్ గారి కుట్ర దాగి ఉందని అనుకుంటున్నామన్నారు. పాదయాత్రలకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ వైయస్సార్ టిడిపి అధ్యక్షురాలు షర్మిల నిన్న శుక్రవారం లోయర్ ట్యాంక్ బండ్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి అక్కడే నిరాహార దీక్ష చేపట్టారు. బలవంతంగా ఆమెను అరెస్టు చేసి తరలించడం విచారించదగ్గ విషయం ఈ సందర్భంగా వారి పాదయాత్రను కొనసాగించుటకు ప్రభుత్వం అనుమతించాలని శాంతియుతంగా జరుగుతున్న పాదయాత్ర దాదాపు 3500 కిలోమీటర్ల మేర జరిగిన పాదయాత్ర జరిగినదన్నారు. శాంతిభద్రతల సమస్య ఎక్కడ తలెత్తలేదు, వ్యక్తిగతంగా వారు ఎక్కడ ఎవరిని విమర్శించలేదు ఎవరిని కించపరచలేదు. అందువలన వైయస్సార్ టిడిపి అధ్యక్షురాలు షర్మిల పాదయాత్రలకు ప్రభుత్వం అనుమతించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు కోడూరు చంద్రయ్య, యువ నాయకులు, సామాజిక విశ్లేషకులు, సామాజికవేత్త మామిడి విజయ్, తౌడు సంజీవ్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు డిఈవో అండ



మంచిర్యాల టౌన్, డిసెంబర్ 10, ప్రజాపాలన : జిల్లా విద్యా శాఖ అధికారి డి ఈ ఒ తీరును నిరసిస్తూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ జిల్లా కేంద్రంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు డి ఈ ఒ అండ తోనే ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ రెండో శనివారాలు పాఠశాలలు నడుపుతూ విద్యార్థులను, ఉద్యోగ, ఉపాధ్యాయులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఒక పక్క ప్రభుత్వ పాఠశాలలు నిబంధనల ప్రకారం రెండో శనివారం సెలవు దినంగా పాటిస్తున్నారు, అందుకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలు నడుపుతున్నారని మండి పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల పై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారి కి, పాఠశాలల కార్యదర్శి కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పవన్, కుమార్, వేణు, సోము, తిరుపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్య ప్రమాణాలు పెంపొందించేందుకు బిఎల్ఆర్ ట్రస్ట్ కృషి: బీఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నత ప్రమాణాలు సాధించేందుకు బిఎల్ఆర్ ట్రస్ట్ కృషి చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చిల్కానగర్ డివిజన్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రస్ట్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శనివారం బండారి లక్ష్మారెడ్డి గౌరవ వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్న విషయాన్ని ట్రస్ట్ దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు చదువుకున్న నిరుద్యోగులను చేరదీస్తూ వారిని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా నియమించి నెల నెల గౌరవ వేతనం అందజేయడం జరుగుతుందన్నారు. మల్లాపూర్, నాచారం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించి నెలనెలా వారికి వేతనాలు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎంబిబిఎస్ వైద్య విద్యలో సీటు సాధించిన పేద విద్యార్థులను గుర్తించి వారికి ఐదున్నర సంవత్సరాల ఫీజులు సైతం తమ ట్రస్ట్ చెల్లిస్తుందన్నారు. క్రీడలలో ఉత్తమ క్రీడాకారులుగా జాతీయస్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులకు అన్ని విధాల ట్రస్ట్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మాస శేఖర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆది, ఇతర సిబ్బంది, నాయకులు కొండల్ రెడ్డి, జగన్, మహేందర్, యాదగిరి, చింటూ, సుధాకర్, రఫీ, వెంకట్, ఫోటో బాలు, నిరంజన్, నవీన్, బాబా, సమీర్, నరసింహ, రవి, రాజిరెడ్డి, సుభద్ర, సత్యవతి, కనకతార తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రసాన చేయించిన సర్పంచ్



జన్నారం, నవంబర్ 10, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్ అంగన్వాడి సెంటర్ వన్ లో శనివారం చిన్నారులకు అన్నప్రసాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్ చిన్నారులకు అన్నప్రసాన్న చేయించారు. అనంతరం అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు టీకాల కార్యక్రమం నిర్వహించారు. గర్భిని బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జాడి సంజీవరాణి, ఏఎన్ఎం మాధవి, ఆశ రజిత, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ అధ్యయన కేంద్రంగా కావ్వాల్



జన్నారం, నవంబర్ 10, ప్రజాపాలన: ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో విస్తరించి ఉన్న జన్నారం మండలం కవ్వాల్ అభయారన్యం క్రమ క్రమంగా శిక్షణ అధ్యయన కేంద్రంగా మారుతుందని అటవీ అధికారులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవలి కాలంలో ఉమ్మడి జిల్లా పరంగా విస్తరించి ఉన్న జిల్లాలో పుల్ల రాక పెరగడంతో అభ్రయన్యానికి కొత్త రూపం వచ్చిందన్నారు పులులు వన్యప్రాణుల సంరక్షణ లకు అభయ్రన్యంలో ప్రభుత్వం అధికారులు అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు ఉమ్మడి జిల్లాల్లో విస్తరించి ఉన్న కవ్వాల్ అభయారణ్యం పై స్థానిక అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. శనివారం మంచిర్యాల జిల్లా జన్నారం డివిజన్లోని బేసిక్ క్యాంపులు, వన్యప్రాణుల క్షేత్ర పర్యవేక్షణ, పద్ధతుల గురించి శిక్షణ కార్యక్రమం, నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్, ఇమ్రాన్, వెంకట్, జన్నారం ఇంధన్ పెల్లి తాళ్లపెట్ ఎఫ్ ఆర్ వో లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరవుతున్న మల్రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 10ప్రజాపాలన ప్రతినిధి :మన కాంగ్రేస్ పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారంరేవు అనగ ఆదివారం రోజున మన యాచారం మండలం యూత్ కాంగ్రేస్ మండల కాంగ్రేస్ పార్టీ కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశం యాచారం మండలం కేంద్రంలో లొ జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మన ఇబ్రహీంపట్నం ముద్దు బిడ్డ మల్రెడ్డి రంగారెడ్డి వస్తున్నారు కావున ప్రతి ఒక కార్యకర్త పత్తి గ్రామంలో నుండి కచ్చితంగా 50 బైక్ లు తో ర్యాలీ గా మల్కిజు గూడ గ్రామంలో ఉదయం 9:00 లకు జండా పోగ్రామ్ కి వచ్చి అక్కడి నుండి ర్యాలీ యాచారం లొ 9:30 గంటలకు జండా పోగ్రామ్ తర్వాత డి యస్ అర్ గార్డెన్ లొ 10:00గంటలకు సమావేశం సమావేశం తరవాత ప్రతి ఒకరు భోజనం చేసి వెళ్లవలిసిందిగా మనవి చేస్తున్నాను ప్రతి ఒక కార్యకర్త తప్పకుండా రావలసినదిగా మనవి చేస్తున్నాను గౌరారం వెంకట్ రెడ్డి యాచారం మండలం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ .

## డాక్టర్ యెగ్గన శ్రీనివాస్‌కు ఘన సన్మానం




మంచిర్యాల టౌన్, డిసెంబర్ 10, ప్రజాపాలన : మంచిర్యాల ఎయిమ్స్ హాస్పిటల్ డాక్టర్ యెగ్గన శ్రీనివాస్ ఆర్థోపెటిక్ విభాగంలో అత్యాధునిక శస్త్ర చికిత్సలో నైపుణ్యం ప్రదర్శించినందుకు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావంతమైన ఆర్థోపెడిక్ అంతర్జాతీయ సదస్సులో 22 మంది వ్యక్తులలో ముఖ్య వ్యక్తిగా ఆయన ను ఎంపిక చేసినందుకు గానుశనివారం స్థానిక హైటెక్ సిటీ కాలనీలోని వెలుగు ఫౌండేషన్ కార్యాలయంలో హైటెక్ సిటీ కాలనీవాసులు, సిటీ వెల్ఫేర్ అసోసియేషన్, హైటెక్ సిటీ వాకర్ అసోసియేషన్, హైటెక్ సిటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ యెగ్గన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చినందుకు మరింత సేవ బాధ్యతలు పెంచేలాగా చేసిందని మంచిర్యాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానని అన్నారు. ప్రేమతో సన్మానించినందుకు హైటెక్ సిటీ కాలనీవాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైటెక్ సిటీ కాలనీ వాసులు హైటెక్ సిటీ కాలనీ అధ్యక్షులు పూరెల్ల పోచ మల్లు, గదెరాజు కృష్ణమూర్తి, బోడ రాజమౌళి, వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు మడుపు రాంప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# విక్రమ్ మరోసారి మెస్మరైజ్ చేయబోతున్నాడట



యూనివర్శల్ స్టార్ కమల్ హాసన్ తన కెరీర్ లో ఎన్నో విలక్షణ పాత్రల్లో నటించడంతో పాటు... విభిన్నమైన గెటప్స్ తో అలరించాడు. కమల్ హాసన్ తర్వాత అత్యధిక విభిన్నమైన గెటప్స్ లో కనిపించిన స్టార్ చియాన్ విక్రమ్. విక్రమ్ గత చిత్రం కోబ్రా లో కూడా చాలా డిఫరెంట్ గెటప్స్ లో కనిపించిన విషయం తెల్సిందే. విక్రమ్ సినిమా అంటే కొత్తదనంను జనాలు కోరుకుంటూ ఉంటారు. కనుక రంజిత్ పా దర్శకత్వంలో ప్రస్తుతం విక్రమ్ నటిస్తున్న సినిమా కూడా అదే స్టైల్ లో ఉండబోతుంది అంటూ తాజాగా విడుదల అయిన ఫొటోలను చూస్తూ ఉంటే అర్థం అవుతుంది. విక్రమ్.. రంజిత్ పా కాంబో మూవీ తంగలాన్ కోసం తమిళ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తంగలాన్ సినిమా కోసం విక్రమ్ ను పొడవాటి జుట్టు మరియు గడ్డం తో పాటు మొహం నల్ల రంగుతో మేకప్ చేశారు. ఈ సినిమా లో విక్రమ్ పాత్ర గురించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. తాజాగా చిత్ర యూనిట్ సభ్యులు విడుదల చేసిన వర్కింగ్ స్టిల్స్ అందరి దృష్టి ని ఆకర్షిస్తున్నాయి. విక్రమ్ తంగాలాన్ సినిమా వర్కింగ్ స్టిల్స్ సోషల్ మీడియా లో వైరల్ అవ్వడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. కొన్ని సన్నివేశాల్లో విక్రమ్ ఈ లుక్ లో కనిపించబోతున్నాడు అంటూ ప్రచారం జరుగుతోంది. రంజిత్ పా విభిన్నమైన దర్శకుడు ఆయన దర్శకత్వంలో సినిమా అంటే కచ్చితంగా అంచనాలు భారీగా ఉంటాయి. ఆ అంచనాలకు తగ్గట్లుగా సినిమా ఉంటుందనే నమ్మకం ఈ స్టిల్స్ ని చూస్తుంటే అర్థం అవుతోంది

# 2023 పాన్ ఇండియా శాసించే తెలుగు సినిమాలివే..!





2022 ఇయర్ ఎండింగ్ కు వచ్చేసింది. నెక్స్ట్ వీక్ అవతార్ 2.. నెల చివరన క్రిస్ మస్ కానుకగా ధమాకా 18 పేజెస్ సినిమాలు వస్తున్నాయి. ఈ సినిమాల సందడి ఎలా ఉండబోతుందో అని ఆడియన్స్ అంతా ఎక్సైటింగ్ గా ఉన్నారు. ఇదిలా ఉంటే 2023 లో భారతీయ సినిమా మీద తెలుగు పరిశ్రమ సత్తా చాటాలని పాన్ ఇండియా సినిమాలు క్యూ కడుతున్నాయి. 2023 లో మన టాలీవుడ్ స్టార్స్ అంతా కూడా పాన్ ఇండియా సినిమాల రేసులో ఉన్నారు. వారిలో మొదటిగా ఆదిపురుష్ గా ప్రభాస్ వస్తున్నాడు. బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా రామాయణ కథతో వస్తుంది. సినిమాను 2023 సమ్మర్ రిలీజ్ ఫిక్స్ చేశారు. బాహుబలి తర్వాత సాహో రాధే శ్యాం అంచనాలను మిస్ అవడంతో ఆదిపురుష్ మీద ప్రభాస్ ఫ్యాన్స్ అంచనాలు పెట్టుకున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఈ రేసులో ఉన్నాడు. ప్రస్తుతం పవన్ చేస్తున్న హరి హర వీరమల్లు సినిమా కూడా నేషనల్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది. పవన్ కెరీర్ లో మొదటిసారి పాన్ ఇండియా అటెంప్ట్ చేస్తున్నారని చెప్పొచ్చు. అలా కూడా పవర్ స్టార్ ఫ్యాన్స్ కి ఈ సినిమా చాలా స్పెషల్ కాబోతుంది. నెక్స్ట్ ఇయర్ పాన్ ఇండియా రిలీజ్ సినిమాల్లో చరణ్ 15వ సినిమా కూడా ఉంది. శంకర్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాతో మరోసారి శంకర్ తన స్టామినా ఏంటో చూపించాలని ఫిక్స్ అయ్యారు. ఆర్.ఆర్.ఆర్ తర్వాత ఎన్.టి.ఆర్ కొరటాల శివ కాంబో మూవీ ఫిక్స్ అయ్యింది. ఈ సినిమా కూడా పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. అయితే ఇప్పటివరకు సెట్స్ మీదకు వెళ్లని ఈ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ అవడం డౌటే అని చెప్పొచ్చు. ఇక మరోపక్క అల్లు అర్జున్ పుష్ప 2 కూడా మరోసారి ఇండియా లెవల్లో సందడి చేయనుంది. సుకుమార్ డైరెక్షన్ లో తెరకెక్కిన పుష్ప 1 సెన్సేషనల్ హిట్ కాగా పుష్ప 2 అంతకుమించి అనిపించేలా ఉంటుందని అంటున్నారు. ఇవే కాకుండా నేచురల్ స్టార్ నాని దసరా సినిమా.. అఖిల్ ఏజెంట్.. తేజా సజ్జా హనుమాన్ కూడా పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాల్లో ఏది తెలుగు సినిమా స్థాయిని పెంచుతుందో.. ఏది టాలీవుడ్ స్టామినాని ప్రూవ్ చేస్తుందో తెలియాల్సి ఉంది.

# పవన్ నిర్మాతకు నో చెప్పిన క్రేజీ మ్యూజిక్ డైరెక్టర్?



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'అజ్ఞాతవాసి' మూవీతో తెలుగులో పరిచయమయ్యాడు కోలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్. ఈ ఏడాది కమల్ హాసన్ నటించిన సెన్సేషనల్ మూవీ 'విక్రమ్'తో దక్షిణాదిలోనే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారాడు. ఈ మూవీకి అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం దక్షిణాది స్టార్లతో పాటు బాలీవుడ్ హీరోలని సైతం ఆకట్టుకుంది. మరీ ముఖ్యంగా ఈ మూవీతో దక్షిణాదిలో అనిరుధ్ హాట్ ఫేవరేట్ మ్యూజిక్ డైరెక్టర్ గా మారిపోయాడు. దేశంలోనే రికార్డు స్థాయి పారితోషికాన్ని డిమాండ్ చేస్తున్న సంగీత సంచలనంగా నిలిచాడు. తన చేతిలో ప్రస్తుతం పలు క్రేజీ సినిమాలున్నాయి. తలైవా సూపర్ స్టార్ రజనీకాంత్ తో నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న'జైలర్' కమల్ హాసన్ తో శంకర్ రూపొందిస్తున్న 'ఇండియన్ 2' షారుఖ్ ఖాన్ తో అట్లీ కుమార్ చేస్తున్న 'జవాన్' ఎన్టీఆర్ 30 అజిత్ 62 వంటి సినిమాలున్నాయి. ఈ ఐదు క్రేజీ ప్రాజెక్ట్ లతో క్షణం తీరిక లేకుండా అనిరుధ్ బిజీ బిజీగా గడిపేస్తున్నాడు. తెలుగులో అనిరుధ్ అంగీకరించిన ప్రాజెక్ట్ ఎన్టీఆర్ 30 తెలుగులో ఇదే తన రెండవ ప్రాజెక్ట్ కావడం విశేషం. ఈ ప్రాజెక్ట్ లతో పాటు మరి కొన్ని సినిమాల కోసం అనిరుధ్ ని చాలా మంది క్రేజీ హీరోలు సంప్రదిస్తున్నారట. ఇదే క్రమంలో టాలీవుడ్ పాన్ ఇండియా ప్రొడ్యూసర్ కూడా రీసెంట్ గా అనిరుధ్ ని సంప్రదించాడట. అయితే ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్ట్ లతో బిజీగా వున్నందున అనిరుధ్ టాలీవుడ్ ప్రొడ్యూసర్ కు నో చెప్పినట్టుగా తెలుస్తోంది. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా సుజీత్ డైరెక్షన్ లో ఓ భారీ గ్యాంగ్ స్టర్ డ్రామాని పాన్ ఇండియా లెవెల్లో ప్రొడ్యూసర్ డీవీవీ దానయ్య ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే. జపాన్ ముంబై హైదరాబాద్ నేపథ్యంలో సాగే అత్యంత పవర్ ఫుల్ ఒరిజినల్ గ్యాంగ్ స్టర్ మూవీని ఈ మూవీని సుజీత్ తెరపైకి తీసుకురాబోతున్నాడు. ఇటీవలే ఈ మూవీని ప్రకటిస్తూ కాన్సెప్ట్ పోస్టర్ ని విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ మూవీకి సంగీత దర్శకుడిగా అనిరుధ్ ని అనుకుంటున్నారట. ఇదే విషయాన్ని అనిరుధ్ ని సంప్రదించి వివరించారట. అయితే తాను వరుస క్రేజీ ప్రాజెక్ట్ లతో బిజీగా వుండటవం వల్ల మీ ప్రాజెక్ట్ ని చేయలేనని అనిరుధ్ నిర్మాత డీవీవీ దానయ్యకు చెప్పినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో క్రేజీ మ్యూజిక్ డైరెక్టర్ కోసం చిత్ర బృందం అన్వేషణ మొదలు పెట్టారట. మళ్లీ దేవీనే ఫైనల్ చేస్తారా? .. లేక మరో సంగీత దర్శకుడిని పిక్ చేసుకుంటారా? అన్నది వేచి చూడాల్సిందే.

# రౌడీ స్టార్ న్యూ లుక్ స్టిల్ కి ఫ్యాన్స్ ఫిదా



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ అభిమానులు ఎన్నో ఆశలు పెట్టుకున్న లైగర్ సినిమా నిరాశ పర్చింది. అయినా కూడా ఆయనపై జనాల్లో ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదు. పాన్ ఇండియా స్థాయిలో రౌడీ స్టార్ యొక్క క్రేజ్ ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉంది కానీ ఏమాత్రం తగ్గలేదు. ఆయన తదుపరి సినిమా ఖుషి కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సమంత అనారోగ్యం కారణంగా ఖుషి సినిమా ఆలస్యం అవుతుంది. అయినా కూడా ఈ లోపు ఏదో ఒక కమర్షియల్ యాడ్ వీడియో లేదంటే సోషల్ మీడియా ఫొటో షూట్ తో అభిమానులను అలరిస్తూ ఉన్నాడు. తాజాగా ఒక యాడ్ షూట్ లో పాల్గొన్న సందర్భంగా విజయ్ దేవరకొండ యొక్క రఫ్ లుక్ అందరి దృష్టిని ఆకర్షించిందట. విజయ్ దేవరకొండ లైగర్ సినిమా తర్వాత జుట్టు మరియు గడ్డం ట్రిప్ చేసి చాలా క్లాస్ లుక్ కి మారాడు. ఖుషి సినిమాలో రౌడీ స్టార్ గుడ్ బాయ్ లుక్ లో కనిపించబోతున్నాడు. అయితే తాజాగా యాడ్ కోసం ఇలా రఫ్ లుక్ లో కనిపించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ న్యూ లుక్ ఫొటోలు సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతున్నాయి. చాలా సింపుల్ టీ షర్ట్ లో ఆకట్టుకునే రఫ్ లుక్ తో విజయ్ దేవరకొండ ఉన్నాడు అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ లుక్ కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముందు ముందు ఆయన నటించబోతున్న సినిమాల్లో ఇలా కనిపించాలని కోరుకుంటున్నాం అంటున్నారు.

# దిల్ రాజుని బాలయ్య ఆ రోజు ఆడేసుకున్నారా?



సీనియర్ హీరోల్లో నందమూరి బాలకృష్ణ ఎంత సీరియస్ గా వుంటారో అంతగా సెన్సాఫ్ హ్యూమర్ తో వ్యవహరిస్తుంటారు. కోపంగా వున్న టైమ్ లో పక్కన ఎవరు చిరాకు తెప్పించిన దబిడి దిబిడే అంటూ వీపే విమానం మోతమోగించే బాలయ్య కూల్ గా వున్నప్పుడు మాత్రం తనదైన మార్కు సెన్సాఫ్ హ్యూమర్ తో అదరగొడుతూ నవ్వులు పూయిస్తుంటారు. ప్రత్యర్థులపై చతుర్లతో కౌంటర్లతో మంటెక్కిస్తూ పూస్తూనే నవ్విస్తూ వుంటారు. రీసెంట్ ఆహా కోసం అన్ స్టాపబుల్ షో ని లీడ్ చేయడం మొదలయ్యాక బాలయ్యలో హ్యూమర్ ఉ రకలేస్తోంది. సెట్ లో సీరియస్ గా వుండే బాలయ్య అన్ స్టాపబుల్ తరువాత నుంచి చతుర్లు ఆడటం మొదలు పెట్టారు. ఎవరు తన కంటికి కనిపిస్తే వారిపై సరదాగా పంచ్ లు వేస్తూనే మండేలా కౌంటర్లేస్తున్నారు. ఆ మధ్య మహేష్ బాబు పై కూడా కౌంటర్లు వేసిన విషయం తెలిసిందే. సెట్ లో కౌంటర్లు బాగా పేలుస్తావంట కదా? అంటూ ఓ ఆట ఆడుకున్నారు. దీంతో మహేష్ బాబు కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలన్నీఆ షో కారణంగా బయటపెట్టాడు బాలయ్య. ఇదే తరహాలో బాలకృష్ణ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజుని ఓ ఆట ఆడుకున్నారట. తనదైన పంచ్ లతో నవ్విస్తూనే కారం పూసినంత పని చేశారట. రీసెంట్ గా అనిల్ రావిపూడి డైరెక్షన్ లో బాలకృష్ణ నటిస్తున్న 108 వ ప్రాజెక్ట్ లాంఛనంగా పూజా కార్యక్రమాలు జరుపుకుంది. ఈ సందర్భంగా మైత్రీ వారితో పాటు మిగతా నిర్మాతలు కూడా హాజరయ్యారు. వీరితో పాటే దిల్ రాజు కూడా హాజరయ్యాడు. ఇక్కడే బాలయ్యకు దిల్ రాజుకు మధ్య ఆసక్తికరమైన సంవాదం జరిగిందట. సందు దొరికితే బాలయ్య ఊరుకుంటాడా..? ఇంకే ముందీ తన చతుర్లతో దిల్ రాజుపై పంచ్ ల వర్షం కురిపించాడట. పిచ్చా పాటి మాటలు అయ్యాక బాలయ్య తన పంచ్ ల ప్రోగ్రామ్ ని స్టార్ట్ చేశారట. 'నిన్ను దిల్ రాజు అని ఎందుకు అంటారు.. నువ్వు రాజు కాదు కాదా' అన్నారట. దీనికి దిల్ రాజు.. తనని అంతా రాజు అని పిలిచే వారని దిల్ సినిమా తరువాత దిల్ రాజు అని పిలవడం మొదలు పెట్టారని చెప్పారట. ఆ సమాధానం బాలయ్యకు సరిపోలేదట. వెంటనే 'నీకు దిల్ కూడా లేదుగా'అని మరో కౌంటర్ వేశాడట. ఆ మాటలు విన్న అక్కడున్న వారంతా ఘొల్లున నవ్వేశారట. కారణం ఏంటంటే ఈ సంక్రాంతికి దిల్ రాజు బాలయ్య చిరంజీవిలకు పోటీగా విజయ్ ని 'వారసుడు'తో దించేస్తుండటం దీని కోసం భారీ స్థాయిలో థియేటర్లని బ్లాక్ చేశాడని వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలోబాలయ్య.. దిల్ రాజుకు కౌంటర్ ఇవ్వడంతో ఆ విషయం తెలిసి అంతా నవ్వుకున్నారని చెబుతున్నారు. దిల్ రాజుతో బాలయ్య దాదాపు 15 నిమిషాల పాటు ఓ ఆట ఆడుకున్నట్టుగా ఇన్ సైడ్ టాక్.

# ఇద్దరు అగ్ర హీరోలని పరిశ్రమ అవమానిస్తోందా?



టాలీవుడ్ ఇండస్ట్రీ ఇద్దరు సీనియర్ అగ్రహీరోలని కావాలనే అవమానిస్తోందా? అంటే అవునని అంటున్నారు నిర్మాతల మండలి అధ్యక్షుడు సి. కల్యాణ్. వచ్చే ఏడాది సంక్రాంతికి సీనియర్ హీరోలు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'వాల్తేరు వీరయ్య' నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'వీర సింహారెడ్డి' చిత్రాలు రిలీజ్ అవుతున్న విషయం తెలిసిందే. ఈ రెండు సినిమాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా థియేటర్లు దక్కడం లేదనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. దీనిపై తాజాగా నిర్మాతల మండలి అధ్యక్షుడు సి. కల్యాణ్ ఘాటుగా స్పందించారు. సంక్రాంతి బరిలో దిగుతున్న సీనియర్ హీరోలు చిరంజీవి బాలకృష్ణ చిత్రాలకు థియేటర్లు ఇవ్వకపోవడం సోచనీయమని సి. కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. చిత్ర పరిశ్రమకు ఎంతో మేలు చేస్తున్న ఇద్దరు సీనియర్ అగ్రహీరోలని తెలుగు చలన చిత్ర పరిశ్రమ అవమానించడమే నని మండిపడ్డారు. ఈ విషయంపై నిర్మాత దిల్ రాజు వెంటనే స్పందించాలన్నారు. పండగ సీజన్ లలో తెలుగు సినిమాలకే ప్రాధాన్యత ఇవ్వాలనే నిబంధనకు కట్టుబడి వుండాలని ఈ సందర్భంగా సి. కల్యాణ్ గుర్తు చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పండగల సమయంలో తెలుగు సినిమాలకే ప్రాధాన్యత ఇవ్వాలని అనువాద సినిమాలకు ప్రాధాన్యత ఇవ్వకాదనే నిర్ణాయాన్ని గతంలో తీసుకున్నామన్నారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ 'తెలుగు నిర్మాతల మండలి ఎగ్జిబిటర్లకు ఈ విషయంలో విజ్ఞప్తి చేసింది. ఈ విషయం పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారిందన్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి సీనియర్ హీరోలు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'వాల్తేరు వీరయ్య' నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'వీర సింహారెడ్డి' చిత్రాలతో పాటు దిల్ రాజు తమిళంలో నిర్మిస్తున్న 'వారీసు' తెలుగులో 'వారసుడు'గా రిలీజ్ అవుతోంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989